
# మిసిమి

మాస పత్రిక

మే, 1991

వెల రూ. 3/-



# Statesmen or Salesmen

Gorbachev is Wall Street, Yeltsin is main street... Gorbachev is Georgetown drawing room, Yeltsin is Newark factory gate.
— Richard Nixon.

*In my days billiards was played for fun. Now it's played for blood.*
— Wilson James.

You have Black Cats, Red Cats and White Cats around you.
— *Biju Patnaik on the security arrangements for central leaders.*

. Rajiv *bhaijya* is Lord Shiva who swallowed poison to save the universe. That is why he allied himself with such people (JD.S). Only he is capable of swallowing and digesting this poison.
— *Former UP Minister Arun Ku...*

## Exercise in narcissism

The Prime Minister, Mr. Chandra Shekhar, on Saturday said he would prove to be a better Prime Minister than others if he got an opportunity to assume the office again, reports PTI.

Replying to questions at a function of the Delhi Union of Journalists in New Delhi, he denied that he had ever stated that he would again become the Prime Minister.

"I never said so, but if become the Prime Minister again. I will be better than others," he said.

• **"Our financial system cannot bear the strain of an unemployment dole and yet, false hopes are being raised. So why then be surprised when these lead to unrest and violence?"**
— ... Mahindra, industrialist, in The

# మిసిమి

***"All that we are is the product of what we have thought," is "We are what we think."*- Dammapada.**

సంపుటి 2 మే 1991 సంచిక 22

## విషయసూచిక

లియో టాల్‌స్టాయ్ - అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

మహామారి మధుమేహం - డా. యం. సౌభాగ్యపల్లి

మధురవాణితో గురజాడ - పురాణం సుబ్రమణ్యశర్మ

యోగం ఆరోగ్యానికా - ఎన్. ఇన్నయ్య

కళాజ్యోతి - టి.వి.యస్.వి. శాస్త్రి

ముఖచిత్రం

లియో టాల్‌స్టాయ్

వార్షిక చందా 40/-

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20.

**Editorial NEST**

B-15, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034.

## DARKNESS AT NOON

### Nightclubs for women raided

SEOUL, Aug 27 — Police raided eight nightclubs here that cater solely to women clients and arrested 31 male prostitutes yesterday, reports AFP.

Three nightclub owners were arrested for employing minors as male hosts for female clients.

A 17-year old high school student employed at one nightclub told police he made more than $1,500 a month "by serving ladies seeking sexual entertainment."

### "I Scream"

*"WHENEVER I hear the word 'icecream', I scream," writes a correspondent. "One has only to see the bylane behind Regal Cinema to realize in what unhygenic conditions it is made. The entire area is a confluence of drainage pipes and effluences. And to think it is a popular brand one screamed about in TV ads. and lapped up by children and grown ups at every street corner, that is responsible. God alone knows about the lesser brands. The NDMC does have a posse of sanitary inspectors but obviously they turn a blind eye to this obnoxious practice - for a consideration. As it is Delhi is notorious for epidemics.*

Today, 100 years after Babasaheb Ambedkar's birth, he is enshrined, used as currency in political trading. They light tapers before his photographs while obliterating his thought with ashes. The wheel of history is being turned back, and we are being asked to come into the mainstream of idol worship and personality cults.

## మేధావుల మెతకలు - 4

# లియో టాల్‌స్టాయ్

సేకరణ: అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

గొప్పవారు ఎవరూ మరొకరు చెప్పిన దానిని ఎప్పుడూ అంధంగా విశ్వసించరు. తాము స్వంతంగా కనుగొన్న జీవితార్థాన్ని తమ అనుభవపరంగా వివరిస్తారు. బుద్ధుడు, సోక్రటీజ్, కన్ఫ్యూషియస్, మోజీజ్ మొదలు పాస్కల్ వరకు అందరూ అదే పని చేశారు. టాల్‌స్టాయ్ గూడా అదే చేయాలనుకొన్నాడు. అజ్ఞాతంగా అంతరించి పోగూడదను కొన్నాడు. అతడి డైరీని పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. "నేను ఒక మహాద్భుతమైన వ్యక్తిని; నా ఆత్మ మహోన్నతం. నన్నెవరు ఎందుకు గుర్తించరు? నేను కుంటి గుడ్డిని కాను. చెడ్డవాణ్ణి అంతకంటె కాను. అయినా నన్నెవరూ ఎందుకు ప్రేమించరో నాకర్థం కాదు." (1853 అక్టోబరు 12, నవంబరు 2, 3 తేదీలు). పాపం అతడు మనుషులతో ఎంతగానో కలిసి పోవాలని, తాదాత్మ్యం చెందాలని ఆక్రోశించే వాడు. అయినా అతడు జనానికి దూరుడే అయ్యాడు. బాహిరకుడే అయ్యాడు.

అతడొక మహా నవలాకారుడు. బహుశా ప్రపంచంలోనే అంతటి మహా నవలా రచయిత మరొకరు లేరంటే అతిశయోక్తి కాదేమో. టాల్‌స్టాయ్ తానెప్పుడూ ఒక మామూలు మనిషినని భావించలేదు. తాను దేవుడికి పెద్దన్న ననుకొన్నాడు. మనుషుల మీద తీర్పు చెప్పే న్యాయాధిపతి ననుకొన్నాడు. అందుకే "తన నవల్లో ఒక పాత్రకు ఒక గుణం ఇవ్వడం, మరో పాత్ర నుంచి తీసివేయడం చేస్తానని" గోర్కీతో అన్నాడు. తాను దేవుడ ననుకొన్నాడు. దేవుడు తనను ఆవహించాడని తలచాడు. "హే తండ్రీ, సహాయపడు, నాలో ఉండిపో. నీవు ఇప్పటికే నాలో ఉండి పోయావు. ఈ సరికే నీవు నేనయ్యావు" (1898 జనవరి 19 డైరీ). దేవుడు టాల్‌స్టాయ్‌ని ఆవహించడంలో ఉన్న చిక్కు ఏమిటంటే, గోర్కీ చెప్పినట్లు, అతనికి తన సృష్టికర్తపై సందేహం. "టాల్‌స్టాయ్, దేవుడూ కలిసి ఉండడమంటే రెండు తోడేళ్ళు ఒకే గుహలో ఉండడం లాంటిది" అంటాడు. గోర్కీ.

ఇలాంటి ఆలోచనలు రావడానికి కారణం అతడు కులీన వంశంలో పుట్టడం, వేల ఎకరాల ఎస్టేటుకు పాలకుడు కావడం, ఆ ఎస్టేటుకు అంటిపెట్టుకొని ఉన్న వేల కొలది వెట్టి బానిసలపై ఆధిపత్యం. చట్టం ప్రకారం ఆ బానిసలు ఆ భూమిలో భాగమే. భూమి ఎవరికి చెందితే బానిసలు వారికే చెందుతారు.

కులీనత, జమీ, బానిసలు, బిరుదులు అతనిలో గర్వాన్ని పెంచాయి. సాహితీ మిత్రులు అతని గర్వాన్ని చూసి అసహ్యించు కొనేవారు "కులీనత, బిరుదులు అంటే ఈ అర్థరహితమైన వ్యామోహం ఎందుకో నాకు అర్థం కాదు" అన్నాడు తుర్గనీవ్, టాల్‌స్టాయ్ గర్వాన్ని చూసి.

"మాకందరికీ అతడంటే అసహ్యం, జుగుప్స", అన్నాడు నెక్రసావ్. "నీవు రాజుల కూతుళ్ళ దగ్గరకు వెళ్ళు, మా దగ్గర కెందుకు?" అన్నాడు కోపంతో ఒకసారి తుర్గనీవ్.

అతడిది అధికారిక తత్త్వం. అది అతడికి వారసత్వంగా దిగుమతి అయింది. టాల్‌స్టాయ్‌ని గురించి అతని కొడుకు ఇల్యా ఇలా రాస్తాడు. "(మా దృష్టిలో) ప్రపంచం రెండుగా విభాజితమైంది. ఒక భాగం మేము; రెండోది మిగతా వారంతా. మేము ప్రత్యేకమైన మనుష్యులం. మిగతా వారు మాకు సములు కారు. ఈ నిరాధారమైన అహంకారానికి, ఆత్మ గౌరవానికి బాధ్యత మా నాన్న మమ్ములను పెంచిన తీరు. దీని నుంచి నేను బయట పడడం కష్టమై పోయింది." ముసలితనంలో గూడ టాల్‌స్టాయ్ తన ఆదేశాలను ఎవరైన సరే తక్షణమే పాలించాలని ఆశించేవాడు.

అతడిది వజ్ర సంకల్పం. దానికి తోడు పరిస్థితులు దానిని ఇంకా ఘనీభవింప జేశాయి. చిన్ననాడే తలిదండ్రులు మరణించారు. ఉన్న ముగ్గురన్నలు బలహీనులు. దురదృష్టవంతులు. అతనిని, ఎర్రని ఏగాని లేని అతని ఆంటీ టాత్యానా పెంచింది. పాపం ఆమె, అతనికి ఏమి చెయ్యాలో, ఏమి చెయ్యరాదో నేర్పింది. అయితే ఏం, ఆమెకు అతని మీద అధికారంలేదు. అతడి తొమ్మిదవ యేట నుంచి అతని జీవితం ఒక క్రమపద్ధతిలో నడవలేదు. స్కూల్లో తాను చదవాలనుకొంది చదివే వాడు. ఏది చెయ్యాలనుకొంటే అది చేసేవాడు. అయితే చేసే పనిని మాత్రం బహు నిష్ఠతో చేసేవాడు. పండ్రెండవ యేట పద్యం రాశాడు. పదహారవ యేట ఓల్గా ఒడ్డున ఉన్న కజక్ విశ్వ విద్యాలయానికి వెళ్ళాడు. కొంత కాలం ప్రాచ్య భాషల అధ్యయనం చేశాడు. తరవాత పందొమ్మిదవ యేట విశ్వవిద్యాలయాన్ని వదిలి, ఇంటికి వచ్చి, స్వంత చదువు మొదలు పెట్టాడు. రసనిష్యందతుందిలమైన కాల్పనిక సాహిత్యాన్ని ఆకళించుకొన్నాడు. డీ కాక్, డ్యూమా, యూజిన్‌స్యూలను ఒంట బట్టించుకొన్నాడు. డేకార్ట్స్, రూసోలను ఔపోశన పట్టాడు. ఒక రకంగా ఇతడు రూసోకు మరణానంతర శిష్యుడయ్యాడు. నూతన నిబంధనల గ్రంథంలోని క్రీస్తు తరవాత, తనను అత్యంతంగా ప్రభావితం చేసిన వాడు రూసోయేనని అతడు చెప్పుకొన్నాడు. రూసోలా స్వయంగా చదువుకొన్నాడు. అతడికున్నంత అహంకారమూ ఉంది. అతనిలా రచయితగా కుదురుకోబోయే ముందు ఎన్నో – రాజనీతి తంత్రం, లా, విద్యా సంస్కరణలు, వ్యవసాయం, సైనికత్వం, సంగీతం – రంగాలలో ప్రయత్నించాడు.

కొన్నాళ్ళు సైన్యంలో పనిచేశాడు టాల్‌స్టాయ్. అతనికి ప్రదర్శన అంటే ఇష్టం. నలుగురి కంటపడడానికి, నలుగురి మెప్పుకోసం ఏది చెయ్యడానికైనా వెనకాడడు. అందుకై తన సుఖ సంతోషాలనే కాదు, ప్రాణాలను ఇవ్వడానికైనా సంసిద్ధమే. సైనికుడిగా ఉన్న రోజుల్లోని డైరీలో "పడే కష్టాలకు, చేసే త్యాగాలకు గుర్తింపు లేనప్పుడు అవి దేనికి?" అని ప్రశ్నించాడు. అది నిరుత్సాహం కలిగించింది.

కాని, అతడు సైనికుడిగా ఉన్న కాలం, అతనిని ఏదో విధంగా నిజంగా హీరోనే చేసింది. ఈ కాలంలోనే అతడు మంచి శక్తివంతుడైన రచయితగా రూపుదిద్దుకొన్నాడు. అసలతడు జన్మతః రచయితే. చిన్ననాటి నుంచి కూడ అతడు ప్రకృతిని, మనుష్యులను నిశితంగా పరిశీలించే వాడు. ఈ పరిశీలనలో అతనిని కొట్టిన మరో

రచయిత ప్రపంచంలోనే లేదు. ఎంతగా పుట్టుకతో రచయిత అయినా, తగు సమయం వచ్చే వరకు ఎవరైనా నిరీక్షించ వలసిందే. ఈ సమయం అతనికి సైన్యంలో చేరడానికి వెళుతూ ఉన్నప్పుడు మార్గ మధ్యంలో, కాకసస్ పర్వత సానువులను దర్శించినప్పుడు, వచ్చింది. అతని నిగూఢ రచనా శక్తులు పురివిప్పి నాట్యం చేశాయి. ఆ దృశ్యంలోని 'అతి ప్రాకృతిక శోభ', అతడి 'చూపుల ఆకలిని' ఉత్తేజ పరిచింది. అంతేకాదు. అప్పుడే అతనిలో నిద్రాణంగా ఉన్న రచనోత్సుకత, ఆ దేదీ ప్యమాన అతి ప్రాకృతిక దృశ్యాన్ని పద బంధం చేయాలని ఉవ్విళ్ళూరింది. అత నిలో కొట్టవచ్చినట్లు కనిపించే మరో లక్షణం ఉంది. అది దేవుని ఘనతకు సంబం ధించిన అతని భావన. ఆ మహాదేవుని ఘనతకు సంబంధించిన భావన, దానితో ఏదో విధంగా ఐక్యమై పోవాలనే వాంఛ – ఈ రెండూ ఆ దృశ్యంతో అతనిలో ఊసు లెత్తాయి.

వెంటనే అతడు రాతకు పూనుకొ న్నాడు. అతడు ''బాల్యం'' రాశాడు. ఆ తరువాత సైనిక జీవితాన్ని ప్రతిబింబిస్తూ ''కథలు'' రాశాడు. స్కెచ్ లు రాశాడు. వాటిల్లో ముఖ్యమైనవి. "The Raid", "The Cossacks", "The Wood felling", "Notes of a Billiard Marker", Three Sebastapol sketches", "Boyhood" (Part of youth) "A Landlord's Morning", Christmas Eve" లు. ఇక్కడ గమ్మత్తు ఏమిటంటే, ఒక ప్రక్క సైనికుడుగా పనిచేస్తూనే, అతడే చెప్పుకొన్నట్లు కొజక్ ఆడవాళ్ళ వెంట పడుతూనే, తాగి తందనాలాడుతూనే, తీరిక చిక్కినప్పుడెల్ల ఇవన్నీ రాశాడు. అటువంటి సమయాల్లో రాయడం అంటే మాటలు కాదు. ''రాయాలనే ప్రబల వాంఛ'' ఏదో అతని గంగవెర్రు లెత్తించి ఉండాలి.

అతనిలో ఈ ''ప్రబల వాంఛ'' వెలుగుతూ ఆరిపోయే దీపంలా పనిచేసింది. ఒక్కో మాటు, మంచి ఉల్లాసంతో తన శక్తి ఏమిటో తనకు తెలిసి రాసే వాడు. 1858లో చెప్పుకొన్నాడు, ''అప్పుడప్పుడు నేను వడికే దారానికి తలా తోక ఉండవు'' మరో మాటు 1860లో ఇలా అన్నాడు. ''గుండె మనకు తెలియకుండానే ఎలా కొట్టుకొంటుందో, నాకు రచనా అంతే.'' అయితే రాయడం అంత తేలిక అనుకోరాదు. అతడు పెట్టుకొన్న ప్రయాణాలు ఎంతో ఉన్నతాలు. వాటితో సరితూగడానికి అతడు ''యుద్ధమూ – శాంతీ'' నవలను ఏడుసార్లు తిరగరాశాడు. ''అన్నా కెరెనీనా''ను అంతకంటె ఎక్కువసార్లు తిరగ రాశాడు. ఈ తిరగరాతలో అతడు అనేక మౌలికమైన మార్పులు చేసేవాడు. ఉదాహరణకు ''అన్నా కెరెనీనా''లో జుగుప్సాకరమైన ఆస్థాన వేశ్యగా ప్రారంభమైన 'అన్నా' చివరి రాతలో మనకు తెలిసిన అత్యంత మాననీయమైన విషాద నాయికగా పరివర్తితమైంది. అతనిలోని ''కళాకారు''ని పిలుపును అతడు విన్నాడు, గుర్తించాడు. అందుకే మానవావిర్భావం తరువాత అతని లాగా రాయగలిగిన వాడు రాలేదు. అందులో ముఖ్యంగా ప్రకృతిని అంత హృద్యంగా, అత్యంత సత్యతా శోభయమానంగా, పూర్ణంగా వర్ణించిన మరో మానవుడు కానరాడు. ఉదాహరణకు, అతడు ''మంచు తుఫాన్'' (Snow Storm) లో కాకసస్ నుంచి యాస్నయాకు తిరుగు ప్రయాణంలో ప్రకృతిని వర్ణించిన తీరు అనితర సాధ్యం. అది మనలను సమ్మోహితులను చేస్తుంది. ధ్వనులు,

అంతర్వాహినులు, చాటువులు ఏమీ లేకుండానే, అతడు ఆ సమ్మోహ మార్మికతను సాధించాడు. దీనిని గురించి ఎడ్వర్డ్ క్రాంక్‌షా ఇలా అంటాడు, ''పరిపూర్ణ స్వచ్ఛత, దర్శనీయతలను ఉపయోగిస్తూ, చిత్రలేఖనంలో వెలుగు చీకట్లను, ఛాయలను రూపొందించు చిత్రకారుని లాంటి వాడు టాల్ స్టాయ్''. మరొకరు అయన్ను ప్రాక్ రాఫిలైట్ చిత్రకారునితో పోల్చాడు. అతడి రచనలలోని ఆకృతులు, స్వరాలు, శబ్దాలు, అల్లిక, వాసనలు, సంవేదనలు – అన్నీ గూడ స్ఫటిక పారదర్శకతతో ప్రత్యక్షమవుతాయి.

ఉదాహరణకు బహిర్ముఖుడైన వ్రాన్ స్కీ,

''చాలా బాగుంది!'' తనలో తాను అనుకొన్నాడు. కాలు మీద కాలు వేసుకొని, ఒక కాలిని చేతిలోకి తీసుకొని, అంతకు ముందురోజు పడడం వలన దెబ్బతిన్న మోకాలి కండర బాధను అనుభవించాడు... అతని బలమైన కాలి తేలిక పాటి నొప్పిని ఆనందించాడు. అన్నాను నిరాశానిస్పృహలకు గురిచేసిన ఆ శీతల ప్రకాశ మాన ఆగష్టు రోజు అతనికెంతో అహ్లాదకరమనిపించింది... గుర్రపు బగ్గీ కిటికీ అద్దంలో నుంచి చూసిన ప్రతిదీ, తానెంత తాజాగా, ఆనందంగా, వీర్యవంతంగా ఉన్నాడో, అంత తాజాగా ఆనందంగా, వీర్యవంతంగా కనిపించింది. అస్తమిస్తున్న సూర్యుని అరుణ కాంతిలో మిల మిల మెరుస్తున్న ఇళ్ళ కప్పులు, ప్రహరీల వంపు సొంపులు, భవంతుల దృష్టి వీక్షణాలు, ఆలుగడ్డల పంట చేలు – అన్నీ సుందరంగా, అప్పుడే కళాకారున్ని కుంచె తడియారని వార్నిష్ చేసిన సుందర ప్రకృతి దృశ్యంలా ఉన్నాయి.

## మరో వర్ణన

''చందమామ కళ తప్పి, ఆకాశంలో శ్వేత మేఘంలా ఉంది. ఒక తార గూడ కనిపించడం లేదు. అంతకు ముందు వెండిలా మెరిసిన బురద గడ్డి మొక్క బంగారు కాంతుల నీనుతోంది. నిలువనీటి గుంటలన్నీ జేగురు రంగును దాల్చాయి. నీలం గడ్డి 'పీత–హరితం' లోకి మారింది... గడ్డలేచి గడ్డివామి మీద వాలింది, తల అటూ ఇటూ తిప్పుతూ, అసంతృప్తితో చిత్తడి నేల వంక చూస్తూ కాకులు పొలాల మీద ఎగురుతున్నాయి. తాను కప్పుకొన్న కోటును తీసివేసి లేచి తలదువ్వుకొంటున్న ఒక ముసలివాని కోసం, చెప్పులు లేని కుర్రాడొకడు గుర్రాలను తోలుకొస్తున్నాడు. తుపాకి నుంచి వెలువడిన పొగ, ఆకుపచ్చని గడ్డిమీద తెల్లగా ఉంది.''

ఈ వర్ణనను చూస్తే మనకు ఏమి అనిపిస్తుంది! ప్రకృతి అంటే అతనిలో ఉన్న ఆరాధన, వర్ణనా సామర్థ్యం, ఉత్తేజం బహిర్గతమయ్యాయి. జీవితాంతం ఈ శక్తిని మనం అతనిలో చూస్తాము. 1896 జూలై 19 తేదీన అతడు తన డైరీలో రాసుకొన్నది చూడండి: ''దున్నిన చేలో వంగిన కలుపు మొక్క ఇంకా బ్రతికే ఉంది. నల్లగా దుమ్ము కొట్టుకుపోయి ఉంది. అయినా బ్రతికే ఉంది. మధ్యలో మాత్రం ఎర్రగా ఉంది. అది నన్ను రాయమంటోంది. జీవితాన్ని అది చివరికంట నిరూపిస్తున్నది. ఆ మొత్తం పొలం మధ్యలో ఏకాకిగా ఆ మొక్క ఏదో విధంగా ''జీవన సర్జక శక్తి''ని ప్రదర్శిస్తోంది. నిశిత, శీతల నిరుద్వేగ నేత్రంతో ప్రకృతిని దర్శించి, అతి మేధావంతమైన కలంతో నిర్దిష్ట పదాలలోకి కూర్చినప్పుడు అతడికి ఎంతో ఆనందం కలిగింది. ఆత్మశాంతి కలిగింది.

అతడు మహోద్భుతమైన నవలా రచయిత. అన్ని పేజీల ''యుద్ధమూ - శాంతీ'', ''అన్నా కెరెనీనా'' లను రాసినా అతనికి 'పునరుక్తి' దోషాన్ని ఆపాదించలేము. ''యుద్ధమూ - శాంతీ''లో మొత్తం సమాజం గురించీ, ఒక యుగాన్నే గురించే వ్రాస్తే, 'అన్నా కెరెనీనా'లో ఒక ప్రత్యేక జన సమూహాన్ని గురించి రాశాడు. ఈ రెండు మహోద్భుతమైన నవలలు అతనిని జాతినేతను చేశాయి. ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జించి పెట్టాయి. డబ్బును బాగా ముట్ట చెప్పాయి. ఏ రచయితకు లభించని నైతిక వైదగ్ధ్యం ఈ నవలలవల్ల ఆయనకు లభించింది.

అతని జీవితంలో మూడు సృజనాత్మక దశలున్నాయి. మొదటిది: 1850ల నాటి తొలి కథల దశ. రెండవది: 1860 ప్రాంతం. యుద్ధమూ - శాంతీ రాయడానికి ఉపయోగించిన ఆరేళ్ళ కాలం. మూడవది: 1870ల ప్రాంతం, అన్నా కెరెనీనా రచనా దశ.

రచనే అతడి ముఖ్య వ్యాసంగం గాదు. ఇంతకంటె కొన్ని మంచి పనులు చేయాలను కొన్నాడు. అవి నైతిక ప్రాముఖ్యం ఉన్న విషయాలు, సమాజ సంస్కరణలకు సంబంధించిన విషయాలు, ఆ రోజుల్లో రచనలు చేయడం కులీనులకు తగిన పనికాదని భావించే వారు. ఎవరో తక్కువ స్థాయి వారు చేయవలసిన పని అది. టాల్‌స్టాయ్‌లోనూ ఇదే భావన ఉండేది. అసలు తాను ఏదైవజ్ఞుడనో, ప్రవక్తనో అనుకొన్నాడు. ఫెట్ అనే కవితో ఒకసారి అతడే అన్నాడు. ''కథలు రాయడమంత బుద్ధిమాలిన పని మరొకటి లేదు. అది అవమానకరమైంది'' ఇక్కడ అవమానం అనే మాటను గమనించాలి. కళాసృష్టి అంటే, రచన అంటే, దేవుడిచ్చిన తెలివి తేటలను దుర్వినియోగం చేయడమే. అందుకే అతడు కాలం మీదపడే కొలది, రచనా వ్యాసంగం వదిలివేసి నైతిక సంస్కరణలు స్వీకరించాడు. కాని ఇక్కడతడు ఆత్మ వంచనకు పాల్పడ్డాడేమో ననిపిస్తుంది. రచయితగా రాణించాడు కాని అతడు రచయిత కాదలచ లేదు. బదులుగా ఏదో నూతన మతాన్ని స్థాపించాలని, ప్రవక్తకావాలని, ప్రపంచాన్ని మార్చాలని కలలు కన్నాడు. కాని దీనికి కావలసిన బౌద్ధిక, నైతిక సామర్థ్యాలు అతనిలో లేవు, ఒక్క సంకల్పం తప్ప. కేవలం సంకల్పంతో ఏమవుతుంది? బహుశా అతడు ఇలా మొగ్గు చూపకపోతే అతని కలం నుంచి ఇంకా ఎన్నో మహా రచనలు జాలువారి ఉండేవి.

అతడు సమాజాన్ని ఎన్నో విధాల సంస్కరించాలనుకొన్నాడు. 1840లో అతడికి వారసత్వంగా జమీ సంక్రమించినప్పుడు రైతు సంస్కరణ ప్రవేశపెట్టాడు. బానిస విమోచనను ప్రవేశపెట్టాలను కొన్నాడు. నూర్పే యంత్రాలను పెట్టి వారి శ్రమ తగ్గించాలనుకొన్నాడు. ఆ తరవాత రైతు సమస్యలకు పూర్తి పరిష్కారం 'విద్య' అనుకొన్నాడు. రూసో మొదలు మేధావులందరూ, నూతన వ్యవస్థను స్థాపించడం ద్వారా శాశ్వత 'మానవ విద్యా' సమస్యను పరిష్కరించ వచ్చనుకొన్నారు. అతడే స్వయంగా రైతు బిడ్డలకు చదువు చెప్పడం మొదలెట్టాడు. ఇదీ ఎంతో కాలం సాగలేదు. బోర్‌కొట్టి జర్మనీ యాత్రకు వెళ్ళాడు.

అతడు నైతికంగా పీరుణ్ణి కావాలను కోవడానికి కారణాలు వేరే ఉన్నాయి.

అతడు చేసిన జూలాయి పనులను అతడెప్పుడూ పాపాలుగా భావించలేదు. దీనికి అతని 'అహం' అడ్డం వచ్చింది. 1949 నాటి నుంచే అతడికి జూదం పిచ్చి ఉంది. మే 1వ తేదీన అతని సోదరుడు సెర్గీకి వ్రాసిన లేఖలో, ''నేను పీటర్స్‌బర్గ్‌కు అనవసరంగా వచ్చాను. పని అంటూ ఏమీ లేదు. డబ్బు జూదంలో పోగొట్టుకొన్నాను. అప్పుల పాలయ్యాను. నా ఎస్టేట్ కొంత అమ్మి డబ్బు పంపించు.'' ఆ తరువాత పదేళ్ళపాటు మధ్య మధ్య జూదం ఆడుతూనే ఉన్నాడు. విపరీతంగా పోగొట్టు కొంటూనే ఉన్నాడు. ఆస్తులు కరిగిపోయాయి. స్నేహితుల దగ్గర, బంధువుల దగ్గర అప్పులు చేశాడు. సైనికుడుగా ఉండగా ఆడాడు. ఆ తరువాత యూరోపు పర్యటనలో ఆడాడు. 1857లో అతడు రాసుకొన్నాడు రూలైట్ (Roulettee) (తిరిగే చక్రం మీద ఉన్న అంకెలపై పందెం కాసే జూదం) ఆరు గంటల దాకా ఆడాను. అంతా పోయింది. ఒక ఫ్రెంచివాని వద్ద 200 రూబుళ్ళు అప్పు చేశాను. అవీ పోయాయి. తుర్గనీవ్ దగ్గర అప్పు చేశాను. అవీ పోయాయి. ఆ తరవాత దీనిని గురించి అతని భార్య ఇలా రాసింది. ''జూదం మంచిది కాదని,. అలా ఆడినందుకు చాల బాధపడ్డాడు. కాని, ఆ కాలంలో చేసిన అప్పులను తీర్చలేని అశక్తతకు అతడు పరితాపం చెందలేదు. అప్పుపెట్టిన వాళ్ళల్లో పేదవాళ్ళు గూడ ఉన్నారు.''

అతడి జూద వ్యసనాన్ని మించింది స్త్రీ వ్యసనం. 1853మే 4వ తేదీ డైరీలో ఇలా ఉంది. ''ఏదో ఒక ఆడది కావాలి. అది లేకపోతే నాకు క్షణం శాంతి ఉండదు.'' కామేచ్ఛ శారీరక రుగ్మతగా తయారయ్యేట్టుగా ఉంది (6 జూన్ 1856). ఆయన జీవిత కథ రాసిన ఐల్మర్ మాడ్ (Aylmer Maude) తో, ''నాకు 81 ఏళ్ళు వచ్చే వరకు కామాన్ని వదలలేక పోయాను'' అన్నాడు. ''గనోరియా మామూలుగా ఎక్కడ నుంచి సంక్రమిస్తుందో, అక్కడి నుంచే నాకు గనోరియా వచ్చింది. దానికి చికిత్స చేయించుకొన్నాను'' అని 1847 మార్చి డైరీలో రాసుకొన్నాడు. 1852లో సోదరుడు నికోలాయ్‌కు ఉత్తరం రాస్తూ, ''సుఖవ్యాధి నయమైంది. కాని రసం మందుల అనంతర ప్రభావాలు నా దుంప తెంచాయి'' అని పేర్కొన్నాడు. వేశ్యలు, జిప్సీలు, కోజక్‌లు, పల్లెపడుచులు, రైతు పడుచులు – ఎవరినీ వదలలేదు.

అయితే తాను మాత్రం ఏరోజు కారోజు, ''ఇలాంటి పని మరొకసారి చేయరాదు'', అనుకొనేవాడు. అసలు అటువంటి ప్రలోభాలకు మూలం ఆడవాళ్ళే అని భావించాడు. ''ఆడది పాపహేతువు'' అన్నాడు. వాళ్ళకు వీలైనంత దూరంగా ఉండాలనుకొనేవాడు. అయినా అది కుదరలేదు.

టాల్‌స్టాయ్ తన ఎస్టేట్‌కు వెళ్ళినప్పుడు బానిస పడుచులను చేరదీసే వాడు. యాస్నా పోలియానాకు రాసిన ఉత్తరంలో ''దునియాషా అందం, యౌవనం మరువ రానివి... బలిష్ఠమైన ఆమె స్త్రీ శరీరం... మరువలేను,'' అని పేర్కొన్నాడు. 1856లో యూరోపు పర్యటనకు వెళ్ళిన కారణం ఒక బానిస పడుచు మరుల నుంచి బయట పడడానికే. తిరిగి వచ్చాక మళ్ళీ మొదలే. ఈసారి యాక్సిన్యా అనే వివాహిత మరులలో కూరుకుపోయాడు. 1858 మే డైరీలో ''ఈరోజు ఆ పెద్ద అడవిలో. నాకు బుద్ధి లేదు. నేను వట్టి వెధవని.. ఇత్తడిలాంటి ఆమె ముఖం, కళ్ళు... ఇంతకు ముందు

ఎన్నడూ లేనంతగా ఆమె ప్రేమలోపడ్డాను. మరో ఆలోచన లేదు. పరిశుభ్రంగా ఉంటుంది. అందహీన కాదు. గాఢమైన గొంతుక. ఏదో కొత్తదనం వాసన. ఎదపై అచ్ఛాదనాన్ని పైకి తంతున్న బలమైన గుండ్రని స్తనాలు.'' ఈమె 1859లో, బహుశ, టిమొఫెయి బజికిన్ (Timofei Bozykin) అనే మగబిడ్డను కన్నది. రైతు బిడ్డలను చదివించాలని సంకల్పం ఉన్నా అతడు ఆబిడ్డను చదివించలేదు. సరిగదా, అతడి పితృత్వాన్ని అంగీకరించలేద. మార్క్స్, ఇబ్సెన్‌లూ ఇదే చేశారు. ఒక్క తుర్గెవ్ మాత్రం తన అక్రమ సంతానానికి తండ్రినని ధైర్యంగా చెప్పుకొన్నాడు. టాల్‌స్టాయ్ ఆ కుర్రవాణ్ణి పశుశాలలో పని చేయనీయడానికి మాత్రం అంగీకరించాడు. ఆ పిల్లవాడేదో తప్పుచేస్తే అతడిని 'అడవి పనికి' పంపాడు. 1900 సంవత్సరంలో టాల్‌స్టాయ్ కొడుకు అలెక్సీ, అతనితో స్నేహం చేసి తన బండితోలే వానిగా పెట్టుకొన్నాడు. ఇక ఆ తరువాత అతని గురించిన సమాచారం ఏమీ లేదు.

టాల్‌స్టాయ్‌కు స్త్రీ అంటే మొదటి నుంచి సదభిప్రాయం లేదు. ''మగవాని లోలుపత, కాముకత, ప్రలోభాలకు స్త్రీయే మూలం'' అనే ప్రాచ్య నానుడిని దాటి టాల్‌స్టాయ్ ఎదగలేక పోయాడు. దీనికి భిన్నంగా అన్నా కరెనీనాను భావన చేసేటప్పుడు గూడ స్త్రీ మనస్సు లోకి లోతుగా తొంగి చూడలేదు. 'స్త్రీని పరిణతి చెందిన మానవిగా' అతడు అంగీకరించలేదు. 1898లో అతడి 70వ యేట ఇలా రాస్తాడు. ''మామూలుగా స్త్రీ బుద్ధిమాలింది. సైతాన్ కోసం ఆమె పని చేసేటప్పుడు సైతాన్ ఆమెకు తన బుద్ధిని ఇస్తుంది. ఆమె అప్పుడప్పుడు దూరదృష్టిని, అద్భుతమైన ఆలోచనను, స్థిరతను ప్రదర్శిస్తుంది. ఎందుకో తెలుసా? ఏదో వెధవ పనిచెయ్యడానికే.'' స్త్రీ స్వేచ్ఛమీద మిల్ వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఇతడు ఏకీభవించలేదు. వేశ్యావృత్తి మాత్రమే ఆడదానికి గౌరవాన్నిచ్చేది, తగినదిగా పరిగణించాడు.

''కొంతమంది స్వేచ్ఛావాదులు అంటున్నట్లు, స్వైర లైంగిక రతిని అనుమతించాలా? అసంభవం! ఇక కుటుంబ జీవితం నాశనమే. ఈ సమస్యను అధిగమించడానికే చట్టం బంగారు బాట వేసింది. అదే వేశ్య. లండన్‌లో ఉన్న 70,000 వేశ్యలను లేకుండా ఆ మహానగరాన్ని ఊహించండి! గౌరవం, నీతిగతి ఏమవుతుంది? కుటుంబ జీవితం ఎలా మనుగడ సాగిస్తుంది? ఎంతమంది పడతులు కన్యలుగా ఉండగలరు? కుటుంబం మనుగడకు వేశ్యావృత్తి అవసరమని నా గాఢ విశ్వాసం'' అని స్ట్రాకోవ్‌కు రాసిన ఉత్తరంలో పేర్కొన్నాడు టాల్‌స్టాయ్.

అలాగని అతనికి కుటుంబానికి మూల స్తంభమైన 'వివాహం' అంటే గౌరవం ఉందా అంటే అదీ లేదు. క్రైస్తవ వివాహం మీద అసలే విశ్వాసం లేదు. మొదట, అతడి ఇరవయ్యో యేట, వలేర్యా ఆర్సెనెవ్ అనే అనాథను పెళ్ళి చేసుకొందా మనుకొన్నాడు. ఆమెను ప్రేమించాడు. ఆమె అదృష్టం బాగుంది. ఆ వివాహం జరుగలేదు. ఆయన డైరీలు చూస్తే తెలుస్తుంది. ''పాపం ఆమెకు ఎముక లేదు, వేడి లేదు, వట్టి ముద్ద. కాని ఆమె నవ్వు లొంగుబాటును సూచిస్తుంది.'' తరవాత

ఆమెకు రాసిన ఉత్తరంలో, ''మన మధ్య చాలా అంతరం ఉంది. ప్రేమ, పెళ్ళి మనకు దుఃఖాన్ని తప్ప ఏమి ఇచ్చి ఉండేవి కావు'' అని పేర్కొన్నాడు.

అతడి 34వ యేట, అతడి చూపు ఒక 18 ఏళ్ళ డాక్టరు కూతురుపై పడింది. ఆమె పేరు సోన్యా బెర్స్. ఈ పెళ్ళి జీవితాంతం సాగుతుందని అతడు ఊహించలేదు. కాని మొత్తానికి కొనకంట సాగింది. పెళ్ళికి అతడు గంట ఆలస్యంగా వచ్చాడు. ఆమె కంట తడిపెట్టింది. పెళ్ళైన తర్వాత ఆరు గుర్రాల బండిమీద మధుమాన యాత్రకు బయలుదేరారు. అప్పుడు ఏడ్చింది. ''మీ అమ్మా నాన్నలను వదిలి రాలేనిదానవు నన్నేం ప్రేమిస్తావు?'' అన్నాడు. బండిలో కూర్చున్న తరువాత ఆమె తొడ గీరడం ప్రారంభించాడు. ఆమె ఏడ్చింది. హోటల్లో ఆమె అతనికి టీ సర్వ్ చేస్తున్నప్పుడు, ఆమెను గీరాడు. మళ్ళీ ఆమె ఏడ్చింది. చివరకు ఆమెతో పడుకొన్న తరవాత ''నమ్మశక్యం గాని సుఖాన్ని ఇచ్చింది. ఈ సుఖం జీవితాంతం కొనసాగుతుందనుకోను'' అన్నాడు. అలాగే అలాంటి సుఖం తరవాత కరవైంది.

కొంతమంది మేధావులు భార్యాభర్తల మధ్య రహస్యాలుండ గూడదంటారు. టాల్‌స్టాయ్ గూడ ఈ కోవకు చెందిన వాడే. అందుకే తన డైరీల నన్నింటిని ఆమె పరం చేశాడు. ఆమె డైరీలు తాను చూడాలన్నాడు. టాల్‌స్టాయ్ చేసిన పెద్ద పొరపాటు పని ఇదే. అతని డైరీలలో ఆమె ఏమి చేసింది? అతని విశృంఖల లైంగిక జీవితం, పిచ్చి తిరుగుళ్ళు, వేశ్యల వేట, జూదం, జిప్సీలతో, బానిస పడుచులతో సాగించిన సంభోగ వర్ణనలు. అప్పుడన్నది ఆమె ''నా కెందుకిస్తారు. ఆ భయానకమైన మీ డైరీలు తీసుకుపొండి''

ఇరవై రెండేళ్ళ కాలంలో ఆమె పన్నెండుసార్లు గర్భం దాల్చింది. కొన్ని గర్భస్రావాలు, కొన్నిసార్లు బిడ్డలు పుట్టి మరణించారు. గర్భాధారణలతో విసిగిన ఆమె లైంగిక జీవితాన్ని నిరాకరిస్తే, ''ఆరోగ్యవంతుడైన భర్తకు, అనారోగ్యమైన భార్య ఉంటే, అతడికి జీవితం దుర్భరమే'' అన్నాడు టాల్‌స్టాయ్. పెళ్ళైన మొదటి నుంచీ టాల్‌స్టాయ్ ఆమెను ప్రేమించడం మానివేశాడు. కాని గత ప్రేమావశేషం మాత్రమే ఆమెలోనూ మిగిలి ఉంది. ఆమె డైరీలో రాసుకొంది. ''అతడి ప్రేమ, అనుకంప తప్ప నాకింకేమీ అక్కరలేదు. కాని అదే అతడు నాకివ్వడం లేదు. ఎవ్వరికీ అక్కరలేని, ఎవరూ ప్రేమించని, వేవిళ్ళతో, పెద్ద బాన కడుపుతో, బురదలో తొక్కబడ్డ నిరుపయోగకరమైన పురుగుని'' ఇటువంటి వివాహం కొనసాగడం కష్టమే అయినా, ఇక ఆమె ప్రేమ జీవితం గురించి ఆలోచించకుండా, గృహ నిర్వహణలో మునిగిపోయింది. అతడి చిత్తు రాత ప్రతులను సాపురాసేది.

వివాహం అతని దృష్టిలో దుఃఖ హేతువు. వివాహ వ్యవస్థ, దాంపత్య ప్రేమ శుద్ధ అబద్ధం.

''వివాహంలో ఒక దుర్మార్గుడికి ఎలా విముక్తి దొరుకుతుందో నేను అర్థం చేసుకోగలను. కాని ఒక శుద్ధమైన అమ్మాయి ఆ వివాహబంధంలో ఎందుకు ఇరుక్కోవాలో నాకు అర్థం కాని విషయం. నేనే ఆడపిల్లనైతే ఈ ప్రపంచంలో ఏమిచ్చినా పెళ్ళి మాత్రం చేసుకోను. ఇక ప్రేమ విషయానికి వస్తే, ఆడకు గాని, మగకుగాని – అదంటే ఏమిటో నాకు బాగా తెలుసు– అందహీన, రసహీనమైన ఒక అనుభూతి భావం– దానికి నా హృదయ

కవాటాలు మూసి వేసి ఉండే వాణ్ణి. ఆ ప్రేమ అంటువ్యాధి నాకు సోకకుండా వీలైనన్ని జాగ్రత్తలు తీసుకొని ఉండేవాణ్ణి'' అని 1877లో తన కూతురు తాన్యాకు చెప్పాడు.

ఇకపోతే టాల్‌స్టాయ్ స్వార్థాన్ని, క్రౌర్యాన్ని బాగా చవిచూసిన వాడు తుర్గనీవ్. రచనా వ్యాసంగంలో సీనియర్ అయిన తుర్గనీవ్ టాల్‌స్టాయ్‌కు ఎంతో సహాయం చేశాడు. తుర్గనీవ్ పెద్దమనిషి. సహృదయుడు. టాల్‌స్టాయ్‌తో తాను విసిగిపోయానన్నాడు. తుర్గనీవ్ అంతటి వాడు తన నవల ''తండ్రులూ–కొడుకులూ''ను చూడమని టాల్‌స్టాయ్‌కిస్తే అతడు దానిని ప్రక్కన పడేసి ఎంచక్కా నిద్రపోయాడు. తుర్గనీవ్‌ను గురించి టాల్‌స్టాయ్ తన డైరీలో ఎన్నో అప్రియాలకు రాశాడు. అసత్యాలు రాశాడు. తుర్గనీవ్ మరణ శయ్య మీది నుంచి రాశాడు. ''ఈ చీటి మీకు అందితే, గట్టిగా ఒకసారి మిమ్మ, మీ భార్యను, పిల్లలను కౌగిలించుకోనీ, నేనిక రాయ లేను. అలసి పోయాను'' ఈ దయనీయ, హృదయ విదారక అభ్యర్థనకు టాల్‌స్టాయ్ ఎలా ప్రతిస్పందించాడు? టాల్‌స్టాయ్ వెళ్ళి చూడలేదు సరికదా, చిన్న చీటి ముక్కైనా పంపలేదు. అతడు అలాగే ఇంకా రెండు నెలలు రోగతల్పంపై జీవచ్ఛవంలా పడే ఉన్నాడు. కాని ఆ తర్వాత తుర్గనీవ్ మరణించినప్పుడు టాల్‌స్టాయ్ వెలువరించిన సానుభూతి వాక్యాలు చూడండి:

''నేనెప్పుడూ తుర్గనీవ్‌ను గురించే ఆలోచిస్తుంటాను. నేను అతనిని అతిగా ప్రేమిస్తాను. అతనంటే నాకు ఎనలేని సానుభూతి, దయ. అతని రచనలు చదివాను. అతనితో జీవించాను''.

ఒక నటుడు ప్రజలకు కావలసిందీ, వారాశించిందీ చెప్పాడు. అంతే అతని భార్య సోన్యా అంది. ''వ్యక్తిగత సంబంధాలు, ప్రేమ నెరపడం, నిజమైన స్నేహం చేయడం ఆయన శక్తికి మించిన పని. బదులుగా అతడు మానవాలిని (వ్యక్తులను విస్మరించి) కౌగిలించుకొన్నాడు. ఎందుకంటే ఈ కౌగిలింతను జనవేదిక మీద జనరంజకంగా, నాటకీయంగా, రసపూరకంగా ప్రదర్శించ వీలవుతుంది''

క్రమ క్రమంగా సోన్యా–టాల్ స్టాయ్‌ల మధ్య సంబంధాల్లో మెరమెరలు అధికమయ్యాయి. సంబంధాలు ఎందు వారాయి. 1898లో టాల్‌స్టాయ్ జీవిత కథా రచయిత అయిన ఐల్‌మర్ మాడ్ తో అన్నాడు. ''మళ్ళీ రాత్రి నేను మగవాణ్ణయినాను.'' ఇలా పడకటింటి రహస్యం బయటి ప్రపంచానికి తెలియడం అంతటి దురదృష్టం మరొకటి లేదనుకొంది ఆమె. ఈ కాలంలోనే అతడి డైరీలలో ఆమెపై విమర్శ ఎక్కువైంది. ఆమె 1890లో రాసింది. నేను ఆయన డైరీలు సాపు రాయడం ఇప్పుడాయనకు ఇష్టం లేదు. పాత డైరీలు నాశనం చేసి పిల్లల, ప్రజల దృష్టిలో పెద్ద మనిషిగా, కనిపించదలిచాడు.'' అందుకని డైరీలు ఆమెకంట పడనీయకుండ జాగ్రత్త పడ్డాడు. ''మా సంబంధాలు మెరుగు పరుచుకోవచ్చు నేమోనని ఆయన డైరీలను రహస్యంగా చదివాను. కాని అవి నా మనస్తాపం పెంచాయి'' అంది ఆమె. ఆమెకు ఏమి కనపడక పోయే సరికి, అనుమానంతో వెతికితే అసలు డైరీ కనపడింది. దానిని కాపీచేసి, దానిమీద ఒక కాగితాన్ని అంటించి ఇలా రాసింది. ''బాధా తప్త హృదయంతో విచారణీయమైన నా భర్త డైరీని కాపీ

చేశాను. నన్ను గురించి అతడు రాసిందంతా అబద్ధం. మా దాంపత్యాన్ని గురించి అతడు రాసిందంతా అబద్ధం, అన్యాయం, దారుణం – దేవుడు క్షమించుగాక! అబద్ధం వక్రీకృతం, అల్లిక, కల్పన''

''శరీరాలతో వేరు చేయబడిన ఆత్మల కలయికయే ప్రేమ'' అంటాడు టాల్‌స్టాయ్. అలా అన్న టాల్‌స్టాయ్ అదేరోజు (1910 జూలై 22) దగ్గరలో ఉన్న గ్రామానికి వెళ్ళి రహస్యంగా తన చిన్న కూతురు పేర వీలునామా రాయించాడు. దస్తావేజులు చెర్ట్‌కోవ్ రాయించాడు. అందులో ఏమి రాసిందీ ఆయనకు తెలియదని అన్నాడు బ్యుల్గకోవ్.

సోన్యా అక్టోబరు 27–28 అర్ధరాత్రి అతడి కాగితాలు – వీలునామా కోసం – వెతకడం చూశాడు. అప్పటికప్పుడు అలెగ్జాండ్రాను లేపి ''ఇప్పుడే ఇల్లు వదిలి పోతున్నాను– ఇది మంచికే'' అన్నాడు. ఆ రాత్రికి రాత్రే రైలెందుకొన్నాడు. ఈ సంగతి తెల్లవారిన తరవాత సోన్యాకు తెలిసినప్పుడు ఆమె ఒక చెరువులోకి దూకింది. నవంబరు 1వ తేదీ నాటికి న్యూమోనియా అస్మాలతో బాధపడుతున్న టాల్‌స్టాయిని ఆస్టపోవ్ స్టేషన్ వద్ద రైలు దించారు. 7వ తేదీ ఆయన మరణవార్త వచ్చింది.

ఆయన సాహిత్యాభిమానుల కలవరపెట్టేది అతని కుటుంబ నాటకం. అందులో విషాదం, అసూయ, ద్వేషం, పగ, మోసం, హిస్టీరియా, లోభం, వెకిలితనం – అన్నీ ఉన్నాయి.

ప్రజలను – వ్యక్తులను – వదిలిపెట్టి అమూర్త భావాలతో అంబరాలకు వారధి కట్టే మేధావులకు టాల్‌స్టాయ్ జీవితం ఒక ఉదాహరణ. టాల్‌స్టాయ్ తన కుటుంబాన్ని నాశనం చేసుకొన్నాడు. తాను తీసుకురాక తప్పదనుకొన్న నైతిక పరివర్తన తీసుకురావడానికి తనను తాను చంపుకొన్నాడు. రష్యాలో తానాశించినట్లు నూతన యుగం రావాలని ఆశించాడు. నూతన యుగం వచ్చింది. కాని తానాశించినట్లు కాదు. 1917లో రష్యా అతడూహించని విధంగా పరివర్తితమైంది. సామాజిక పునరుజ్జీవనాన్ని గురించి అతడు రాసిన దానినంతా అది అర్థ రహితం చేసింది. ●

"Tolstoy is great
as the spokesman
of the ideas
and sentiments that emerged
among the millions
of Russian peasants
at the time
the bourgeois revolution

# మహామారి మధుమేహం

Dr. M. Sowbhagya Valli B.Sc., M.D., D.G.O.

మధుమేహం అంటే డయాబిటిస్. అన్ని జబ్బుల లాంటిది కాదు. క్యాన్సర్, ఎ.యి.డ్సు లాగ భయకరంగా కనపడే వ్యాధి అసలేకాదు. మనిషిపైకి పొన్నకాయ లాగ చూడముచ్చటగా కనిపిస్తూ వుంటాడు. ఆహార నియమం వ్యాయామా లతో వ్యాధిని అదుపులో పెట్టానన్న ధీమాతో వ్యాధితో సహజీవనం చేస్తూ వుంటాడు. కానీ వారికి తెలియకుండానే డయాబిటిస్ వ్యాధిగ్రస్తులను వెక్కిరస్తూ లోపల అవయవములకు ప్రాకుతూ వుండ డమే ఈ జబ్బు ప్రత్యేకత. కొన్ని దశా బ్దాలు మూగగా వుండి ఒక్కసారి అగ్నిప ర్వతంలా పేలి శరీరంలో ఏభాగాన్ని ముట్ట డిస్తుందో చెప్పడానికి వీలులేని అసాధారణ వ్యాధి డయాబిటిస్.

## కొన్ని అనుభవాలు వినండి

స్నేహితులు లాయరు నాగేశ్వరరావు గారు కొంతకాలం క్రితం గ్రామంనుంచి వచ్చారు. మంచి విగ్రహం. ఈమధ్య బాగా వళ్ళువచ్చింది. రాక రాక వచ్చారుగదా అని స్వీట్, హాట్లతో టిఫిను పెట్టాను. ముందు కాస్త సంశయించారు. ''అమ్మా ఈమధ్య 5-6 సంవత్సరముల నుంచీ కాస్త డయాబిటిస్ వచ్చింది. నోటికి కొంచెం తాళం వేశాను'' అన్నారు. ''అయ్యో తెలి యక పెట్టాను తిని ఆరోగ్యం పాడుచేసుకో కండి, పోనీ మజ్జిగ త్రాగుదురు గాని'' అన్నాను.

''అమ్మా మీరు పెడితే తినకుండా వుండగలనా'' అంటూ గబగబా ప్లేటు ఖాళీ చెయ్యడమే కాకుండా చాలా బాగున్నా యని, స్వతంత్రం కొద్దీ అడిగి తిని ''అంతగా అయితే మరో —— మాత్ర వేసుకుంటాను'' అని చెప్పి వెళ్ళిపోయారు. ఆరోజంతా ఈయన యిలానే నియమం లేకుండా తిని మాత్రలు వేసుకుంటారు గావున్ను అని తల్చుకుంటే బాధకలిగింది. పదిహేను రోజుల తర్వాత గుండెపోటుతో ఆయన గ్రామంలో మరణించారని తెలి సింది. బాధపడ్డాను - మా పనిమనిషి ఎల్లమ్మ మూడు రోజులు పనికి రాలేదు. నాలుగో రోజున రాగానే ''ఎందుకే యిల్లా మానేసి బాధపెడుతున్నావ్'' అని గద్దించే సరికి ఏడ్వడం మొదలు పెట్టింది. ''అమ్మా మా యింటాయన కాలులో ఎప్పుడో దెబ్బ తగిలిందట. అది యింకా మానలేదు. ఆడు కూలికి పోయి నెల తిరి గింది. కాలు అదేందోలాగ అయిందమ్మా'' అంది. ''తీసుకు రావే చూస్తాను'' అన్నాను. తీరా చూద్దును కదా, కాలులో రక్తప్రసరణలేదు. నల్లగా అవుతూ రంగు మారుతోంది. దాంతో మూత్ర పరిక్ష, రక్త పరిక్షలవల్ల వాడికి డయాబిటిస్ తీవ్రంగా వున్నట్లు తేలింది. పాపం కాలు మోకాలు పైవరకూ తీసివేయవలసి వచ్చింది.

మరోసారి నా స్నేహితురాలు సంధ్య హఠాత్తుగా ఒక రోజు ప్రొద్దున్నే వచ్చింది. ఏమిటే యిల్లా వూడిపడ్డావు అన్నాను ఆశ్చ ర్యంగా. సందిగ్ధంగా అక్కడ వున్న మావారి వంక చూస్తూ ''ఒక్కసారి గదిలోకి రావే, పుణ్యం వుంటుంది'' అంది. గదిలోకి వెళ్ళాక చెప్పాలంటే సిగ్గుగా వుందే. కానీ ఈ బాధతో ఆరు నెలలనుంచీ శతమతం అయి

పోతున్నాను. మానంలో భరించలేని దురద. ఎక్కడ వున్నా వొకటే గోక్కోడం. చాలా అసహ్యంగా వుందే'' అంది. ఆ క్షణంలో బుర్రలో ఒక చిన్న వెలుగు వెలిగింది. సంధ్యా, మీ అమ్మగారికి డయాబిటిస్ వుండేదనుకుంటా. ఎప్పు డైనా మూత్రం పరీక్ష చేయించావా? అన్నాను.

పరిక్షల తర్వాత సంధ్య Moderate Diabetic అని తేలింది. డయాబిటిస్ VULVITIS వల్ల ఈవిధంగా దురదలు వస్తాయి. డయా బిటిస్ చికిత్సతోపాటు మానంలోని యిన్ ఫెక్షన్‌కు చికిత్స చేయిస్తేనే తగ్గుతుంది. చాలామందిలో సంధ్యలాగ డయాబిటిస్ వున్నట్లు ఈబాధ వచ్చింతర్వాత తెలుసు కోడం జరుగుతుంది.

ఇంకోసారి సరళ తన 14 సంవత్సరాల కొడుకుని తీసుకు వచ్చింది. ''వీడు తినడం నాకన్నా ఎక్కువే తింటాడు. కొక్కిరాయిలాగ ఎల్లా వున్నాడో చూడు. ఈ వయస్సుకి 18 కేజీల తూకం వున్నాడు. వీడి సంగతి చూడవే'' అంది. వాడి పరిక్షల తర్వాత వాడు Severe Diabetic అని తేలింది. వాడికోసం చాలా కర్చు చేసింది కాని 18 సంవత్సరాలకు పోయాడు.

ఇహ రుక్మిణి నా చిన్నప్పుడు నాతో ఆడుకునేది. పెద్ద చదువులకురాక డిగ్రీతో ఆపి పెళ్లి చేసుకుంది. పెళ్లయి ఎనిమిది సంవత్సరాలు. పిల్లలు లేరు. అత్తగారు మన మల కోసం మూడు D & C లు చేయించింది కోడలికి. యింకా పిల్లలు పుట్టకపోతే సాధిం చడం అవలంభించిందట.

అది విని మీ ఆయనగూడా పరీక్ష చేయించుకున్నాడా? అన్నాను. ''లేదే'' ఆయన పరిక్ష అంటే బిగుసుకుంటాడు అంది. అతని తల్లికి గాని తండ్రికిగానీ డయాబిటిస్ వుందా అని అడిగాను. ''సరే పో యిద్దరూ డయాబిటిస్‌తో పత్యాలు చేస్తూ వుంటారు'' అంది. అది చాలా సాధారణ విషయంలా. పరీక్షల తర్వాత రుక్మిణి భర్తకిగూడా డయాబిటిస్ ఉన్నట్లు తేలింది. ఆయనకు చికిత్స చేసిన తర్వాత వాళ్లకు వొక్క బాబు పుట్టాడు.

యిల్లా రాస్తే ఎన్నో వందల రోగుల కథలు రాయవచ్చు. యివన్నీ ప్రేమగాథలు కావు. జీవిత సత్యాలు.

## డయాబిటిస్ వల్ల

1. గుండెపోట్ల ప్రమాదాలు రెట్టింపవు తాయి.
2. కళ్లలో శుక్లాలువస్తాయి. కళ్లలో రెటీనా (మన ప్రతిబింబాలు పడే తెర) దెబ్బ తింటుంది. అంటువ్యాధుల ఇన్‌ఫెక్షన్ లు వస్తాయి.
3. బ్లడ్ ప్రెషర్ ఎక్కువ అవ్వచ్చును.
4. మూత్ర పిండాలు దెబ్బతిన వచ్చును.
5. వంధ్యత్వానికీ, గర్భం వచ్చినా పిల్లలు కడుపులోనే పోవడం జరగవచ్చును. తగిన ముందు జాగ్రత్తలు లేకపోతే.
6. కాళ్లు తిమ్మిరులు, బలహీనత, అతి మూత్రము.

యివి సాధారణంగా అందిరికీ తెలిసిన గుణాలు. శరీరంలో ప్రతి అవయవం మీదా ఈ డయాబిటిస్ ప్రభావం కాస్తో కూస్తో వుండక మానదు. మన ప్రజలలో కర్మ సిద్ధాంతంమీద నమ్మకం ఎక్కువ. అందు వల్ల వచ్చే ప్రతి ప్రమాదాన్ని కర్మకింద జమకట్టి తృప్తి పడతాము.

## డయాబిటిస్ అంటే ఏమిటి? ఆ వ్యాధి ఎందుకు వస్తుంది? దాన్ని నిరోధించడం ఎలా?

అన్నవి తర్వాత ప్రశ్నలు.

ప్రపంచంలో 100 మిలియన్‌ల డయాబిటిస్ రోగులు వున్నట్లు లెక్కలు చెప్తున్నాయి. వారిలో 12 మిలియన్లు అమెరికాలోనూ, 42 మిలియన్లు ఇండియాలో వున్నారని సర్వేల వల్ల తెలిసింది. దక్షిణ అర్జెంటీనా దేశంలో 35 సంవత్సరాల వయస్సుపై బడిన ప్రజలలో నూటికి 50 మంది ఈ జబ్బుతో బాధపడుతున్నారట. ప్రపంచంలో అన్ని దేశాలకంటే అధికశాతం డయాబిటిక్సు ఈదేశంలో వున్నారు. వీరిలో చాలా మందికి ఏదో కాంప్లికేషన్ వచ్చే వరకూ ఈ వ్యాధి వుంధనే తెలియదు. ఒకవేళ ప్రథమ దశలలో తెలిసినా, వుండే చిహ్నాలు అంత బాధపెట్టేవి కాదు గనుక లెక్కచెయ్యరు.

## డయాబిటిస్ ఎందుకు వస్తుంది?

మన శరీరం ఆరోగ్యంగా పనిచెయ్యాలంటే కారు నడపడానికి పెట్రోలు ఎంత అవసరమో, శరీరానికి శక్తి యిచ్చేందుకు గ్లూకోజ్ గూడా అంత అవసరము. మనం తినే ఆహారంలో పిండి పదార్థాలు, అత్యవసర పరిస్థితులలో క్రొవ్వు పదార్థాలు గ్లూకోజ్‌గా మారి శక్తియిస్తాయి. శరీరావసరాలకు మించిన గ్లూకోస్ భావి అవసరాల కోసం కార్జం (Liver) లోను కండలూ, క్రొవ్వు లోనూ దాచుకునేందుకు INSULIN సహాయ పడుతుంది.

మానవ శరీరంలో PANCEREAS అనే గ్రంధి ఉంది. దావి కణముల నుంచి INSULIN. తయారీ అవుతుంది. అవసరాలకు తగినంత INSULIN రక్తంలోకి స్రవించి రక్తంలో గ్లూకోజ్ పరిమాణాన్ని సాధారణ స్థితికి తెస్తుంది INSULIN. తగినంత శరీరంలో లేకపోతే, రక్తంలో గ్లూకోజ్ పేరుకొని, మూత్రపిండాల ద్వారా విసర్జింపబడుతుంది. ఈ విధంగా గ్లూకోజ్ విసర్జింపబడడంవల్ల శరీరంలో నిస్సత్తువ ఏర్పడుతుంది. డయాబిటిస్ రెండు రకములు. మొదటిరకం 18 సంవత్సరముల లోపు పిల్లలో కన పడుతుంది. వీరు ఎంత తిన్నా బలహీనంగా వుంటారు. అతి మూత్ర విసర్జన, బలహీనత చోటుచేసు కుటుంది. మొత్తం డయాబిటిస్ రోగులలో 10 శాతం వీరిలోనే యిటువంటి రుగ్మత కనపడుతుంది.

ఈ వ్యాధి వున్న పిల్లలలో పాంక్రియాస్ గ్రంధి కణములకు INSULIN తయారు చేసే శక్తి లోపిస్తుంది. ఇది ఒక రకమైన Auto-Immune Disease అంటే Insulinతయారు చేసే కణాలమీద శరీరంలో వ్యాధి నిరోధక కణములు దండయాత్ర చేసి, వాటిని ధ్వంసం చేస్తాయి. అందువలన ఈ రోగులలో INSULIN లోపం వుంటుంది.

రెండవరకం:- మధ్య వయస్కులు, 40 సంవత్సరముల పైబడిన వయస్సు వారిలో కనుపించే జబ్బు. వీరిలో ఎక్కువ బ్లడ్ ప్రషర్ గూడా తోడుగా వుంటూ వుంటుంది. ఈ కోవకు చెందిన రోగులు బొద్దుగా ఎక్కువ బరువుతో లావుగా కానీ వుంటారు. వీరిలో వున్న INSULIN రక్తంలోని గ్లూకోజ్‌ని అదుపులోనికి తీసుకు వచ్చేందుకు సరిపోదు. అందువల్ల రక్తంలో గ్లూకోస్ పరిమాణం పెరుగుతుంది.

ఈ రకం డయాబిటిస్ చాలా మెల్లగా శరీరంలో వ్యాపిస్తూ గుండెపోటు, పక్షవాతం, యింకా కళ్లలో శుక్లాలు, శరీరం తిమ్మిరులు యిలాంటి గుణాలు కనపడ్డ తర్వాతనే డయాబిటిస్ వున్నట్లు తెలుసుకోడం జరుగుతూ వుంటుంది. డయాబిటిక్సులో నూటికి 90 మంది ఈ కోవకు చెందినవారే.

ఈ రెండు రకాల డయాబిటిస్ కుటుంబాలలోని సభ్యులకు సంక్రమిస్తుంది.

## ఈ వ్యాధిని నిరోధించడము ఎల్లాగ?

యిన్‌సులిన్ కనిపెట్టక పూర్వము మధుమేహం జబ్బు వున్నరోగులు చాలా రకాల బాధలలో చనిపోయేవారు. ఈ రోజులలో INSULIN తీసుకుంటూ ప్రజలు మధుమేహంతో సహజీవనం చేస్తూ ఎక్కువ కాలము జీవిస్తున్నారు

ఆధునిక యుగంలో మధుమేహం తగ్గించడానికి రెండే మార్గాలు 1. INSULIN సూదులు 2. రక్తంలో glucose ను తగ్గించే మాత్రలు.

వ్యాధి వుద్రేకాన్ని బట్టి ఏరకం మందులు వాడాలో డాక్టర్లు నిర్ణయిస్తారు. రోగులే మూత్ర పరీక్ష చేసుకోడం, యిన్‌సులిన్ సూది తీసుకోడం నేర్చుకుంటారు. యిదే చాలా పెద్ద విశేషంగా పరిగణింపబడుతోంది మనదేశంలో.

అమెరికా దేశంలో కెన్‌మేగ్డొనాల్డ్ అనే కంప్యూటర్ యింజనీరు సన్నని సూదిని చర్మం క్రింద పెట్టుకుని INSULIN పంపు ద్వారా, INSULIN DRIP తీసుకుంటూ వుంటాడట. ఆయన జేబులో రక్తంలో గ్లూకోజ్ పరీక్ష చేసే యంత్రం వుంటుందట. దాంతో రోజుకు 5,6 సార్లు రక్తంలో గ్లూకోజ్ ఎంతవుందో చూచుకుంటూ, పనిచేస్తున్నాడట. వింతగా వుంది కదూ.

యింకా ఈ పంపులు మనదేశంలో కనపడడం లేదు. మామూలుగా డాక్టర్లు పర్యవేక్షణలో INSULIN తీసుకుంటున్నా కొన్ని సార్లు రక్తంలో గ్లూకోజ్ చాలా తగ్గి HYPOGLY CAEMIA అనే ప్రమాద కరమైన అపస్మారక స్థితిలోకి పోతారు. ఆ పరిస్థితిని గ్రహించి మళ్లీ గ్లూకోజ్ డ్రిప్ యిస్తే రోగులు ప్రమాదంనుంచి బయట పడతారు. INSULIN పంపుద్వారా DRIP గా స్వంతంగా తీసుకుంటే రోగులకు క్షేమమా?

రోజుకు ప్రొద్దున లేక సాయంత్రం Insulin Injection ద్వారా తీసుకోడం క్షేమమా? అన్న విషయం మీద అమెరికాలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఒకటి రెండు సంవత్సరములలో పరిశోధనల పర్యవసానము తెలుస్తుంది.

ఇంకొక వింత సంఘటన చదవండి. మార్కోరీ హంటర్ అనే ఆవిడ న్యాయవాదట. ఆవిడకు 14వ సంవత్సరములో డయాబిటిస్ వచ్చిందట. తర్వాత కాళ్లు తిమ్మిరులు, కంట్లో శుక్లాలు, 29వ సంవత్సరంలో గుండెపోటూ వగైరాలు వచ్చాయట. ఆవిడ అన్నీ తట్టుకుని ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా వుండి INSULIN గూడా తీసుకోవడం లేదట.

''ఇది ఎలా సాధ్యం'' అని ఆశ్చర్యపోతున్నారా? ఆవిడకు మూత్రపిండాలు, పాంక్రియస్ గ్రంథీ మార్పిడి చేశారట. తర్వాత INSULIN లేకుండా జీవితం గడుపుతోందట.

సైన్సు బ్రహ్మ కన్న వింతలు సృష్టిస్తోంది కదూ! యివన్నీ ఖరీదైన చికిత్సలు. మన ప్రజానీకానికి అందుబాటులోకి రావడానికి చాలా కాలం పదుతుంది. ఇల్లాంటి వింత చికిత్సలు ప్రపంచంలో జరుగుతున్నాయని ప్రస్తుతం విని సంతోషిద్దాము.

## రక్తంలో ఎంత గ్లూకోజ్ వుండాలి? అది ఎక్కువ అయితే నష్టం ఏమిటి?

ఆరోగ్యవంతుల రక్తంలో 60-120 –% పంచదార వుంటుంది. రక్తంలో

గ్లూకోజ్ ఎక్కువ అయితే అది రక్తంలోని కొన్ని రకముల మాంసకృత్తులలో కలిసి రక్తనాళముల లోపల గోడలమీద జిగురు లాగ పేరుకుని, రక్తనాళముల వైశాల్యాన్ని కుంచింప చేస్తుంది. అందువలన శరీరం లోని ముఖ్యమైన అవయవములకు గుండె, మెదడు, మూత్రపిండాలకు అవసరమైన రక్తము ప్రసరించక గుండెపోటు, మూత్ర పిండాల పని సరళిలో మార్పులూ రక్త పోటు పెరగడమూ, మెదడుకి రక్తప్రసరణ తగ్గి పక్షవాతము మొదలయిన రుగ్మతలకు లోనవవచ్చును.

మధుమేహంతో బాధపడే వారి భావి జీవితాలు (Prognosis) ఎట్లా వుంటుంది?

ఆధునిక పరిజ్ఞానంతో మూత్రపిం డాలు దెబ్బ తింటే, రక్తంలో పేరుకున్న విష పదార్థాలను dialysis (అదొక చిన్న పనిముట్టు) ద్వారా తొలగించి రక్తాన్ని శుభ్రపరుస్తున్నారు లేదా మూత్ర పిండా లనే మార్పిడి చేస్తున్నారు. గుండెకు రక్త ప్రసరణ తగ్గితే bypass surgery ద్వారా గుండెకు రక్తప్రసరణ ఎక్కువ చేస్తున్నారు. మెదడు రక్త నాళములలో రక్తం గడ్డ కడితే శస్త్ర చికిత్స ద్వారా ఆ గడ్డను తీసివేస్తు న్నారు. లాసర్ (LASER) చికిత్స ద్వారా కంటి దృష్టిని కాపాడుతున్నారు. ఈ ఆధు నిక చికిత్సల వల్ల కొందరి జీవితాలు మరి కొంత కాలము పొడిగించడానికి వీలవు తోంది. కానీ Complications వచ్చిన తర్వాత ఎల్లా అయినా జీవితము సజావుగా సాగదు. Dr. Jordan Veir జాసొరిన్ డయా బెటిక్ సెంటర్ డైరెక్టర్ ఏమంటున్నాడో వినండి – "ఆధునిక పద్ధతుల ప్రకారం చికిత్సలు కొందరికి జరుగుతున్నా, యిప్పుడిప్పుడే ప్రజలకు రక్తంలో గ్లూకోజ్ ఎక్కువ వుండడం ప్రమాదకర మని అర్థం అవుతోంది" అంటున్నారు.

డయాబెటిస్ వచ్చిం తర్వాత చికి త్సలు చెయ్యడం ఖర్చుతోనూ బాధ తోనూ కూడిన పని. ఎటువంటి వారిలో డయాబెటిస్ వస్తుందో జబ్బు చిహ్నాలు, జాగ్రత్తలు ప్రచారం చెయ్యడం వల్ల ఈ జబ్బు తీవ్ర రూపంలో ప్రజలకు ముట్టడిం చకుండా, అరికట్టడమే కాకుండా, ఈ వ్యాధి సోకిన రోగుల జీవితాలను పొడిగించ వచ్చును.

## కొన్ని జాగ్రత్తలు గమనించండి:

1. కుటుంబంలో డయాబెటిస్ గనుక వుంటే, 35-40 సంవత్సరముల వయస్సు వచ్చినప్పటి నుంచీ ప్రతి ఆరు నెలలకూ రక్త పరీక్ష, మూత్ర పరీక్ష చేయించు కుంటూ వుండాలి.

2. డయాబెటిస్ వచ్చే నడి వయ స్కులు చాలా మంది లావుగా వుంటారు. ఇటువంటివారు భోజనం క్రమబద్ధం చేసి, క్రొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు తగ్గించి, రోజా కనీసం రెండు కిలోమీటర్లు నడుస్తూ, శరీర తూకాన్ని అదుపులో వుంచాలి.

3. కళ్ల దృష్టి విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరము. డయాబెటిస్ కుటుంబాలలో సభ్యులు తప్పకుండా ప్రతి సంవత్సరమూ కళ్లు స్పెషలిస్టును సంప్రదించి FUNDUS పరీక్ష చేయించుకోవడం చాలా అవసరము.

తల్లీ తండ్రీ యిద్దరిలోనూ ఈ వ్యాధి వుంటే, 80% బిడ్డలలో వ్యాధి వచ్చే ప్రమా దము వున్నది. రేడియో, టి.వి., వార్తా పత్రికలు మొదలయిన ప్రచార సాధనాల ద్వారా వ్యాధి తక్కువ తీవ్రతలో వచ్చేం దుకూ, తొలి దశలోనే తెలుసుకునే మెళు కువలూ, ప్రజలకు తెలియజెప్పాలి.

వర్ధమాన దేశాలలో పుష్టికరమైన ఆహారము తిని వ్యాయామం చెయ్యడానికి తీరుబడి లేనివారు చాలా మంది ఈ వ్యాధికి గురి అవుతున్నారు. వెనుకబడిన దేశాలలో గూడా భావి తరాలలో ఈ జబ్బు ఎక్కువ అయ్యే ప్రమాదం వుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

అమెరికా లాంటి వర్ధమాన దేశం, 20 బిలియన్ల డాలర్లు సాలీనా ఈ వ్యాధి చికిత్స కోసం ఖర్చు చేస్తోందట. అందులో కొంత భాగమేనా, వ్యాధి నిరోధక చర్యలను తెల్పే విజ్ఞాన ప్రచారం కోసం ఖర్చు పెడితే, ఈ భయంకర వ్యాధి నుంచి ప్రజలను కాపాడ వచ్చునని కొందరి అభిప్రాయము.

వర్ధమాన దేశాలలో శాస్త్రజ్ఞులు ''మేము డయాబెటిస్‌కి చికిత్స చెయ్యడం కాదు, అసలు డయాబెటిస్ రాకుండా నిరోధిస్తాం'' అంటున్నారు.

చిన్న పిల్లలలో వచ్చే డయాబెటిస్‌లో ఈ జబ్బుకు కారకాలైన వ్యాధి నిరోధక కణములను పోల్చి వాటిని నాశనం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు.

మసూచి, ధనుర్వాతము మొదలయిన జబ్బులు రాకుండా VACCINE లు యిచ్చినట్లు, ఈ వ్యాధి నిరోధక కణములు పెరగకుండా నిరోధించే Vaccine అనతికాలంలోనే తయారుచేస్తాం అంటున్నారు అమెరికన్ శాస్త్రజ్ఞులు.

రెండవ కోవకు చెందిన మధ్య వయస్కులైన డయాబెటిస్ రోగులు. శరీరం తూకం పెరగకుండా చూచుకుంటూ, అప్పుడప్పుడు రక్తం, మూత్రం పరీక్షలు చేసుకుంటూ వ్యాధిని తొలి దశలో పట్టే ప్రయత్నాలు చెయ్యాలి. వ్యాధి సోకిన తర్వాత యిన్సులిన్ సూదులూ మాత్రలూ, ఆహార విహారములలో మార్పుల వల్లవ్యాధిని అదుపులోకి తెచ్చుకోవాలి.

ఈ జబ్బు వర్ధమాన దేశాల ప్రగతిలో ఒక భాగం అని కొందరి అభిప్రాయము. శిరితో పాటు, పుష్టికరమైన ఆహారం తిని, శరీరాలను పెంచడంవల్ల డయాబెటిస్ అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువ అయిందనీ, ముందు ముందు అభివృద్ధి చెందే దేశాలకు వ్యాపించే ప్రమాదం వుందనీ అమెరికన్ డయాబెటిక్ ఎసోసియేషన్ వారు అభిప్రాయ పడుతున్నారు.

మన దేశం ఎందులో వెనుకబడి వున్నా జబ్బులలో మనం ముందే వుంటాం. ఇప్పటికే మన దేశ జనాభాలో 5 శాతం మంది, అంటే 40 మిలియన్ల ప్రజలలో ఈ వ్యాధి వున్నట్లు ఈ మధ్య సర్వే వల్ల తేలింది.

వర్ధమాన దేశాలలో 50 సంవత్సరముల క్రింద ప్రబలంగా వుండిన జబ్బులు మలేరియా, టిబి, కుష్టు, ఎనీమియా జబ్బులు, యింకా మన ప్రజలను పీడిస్తూనే వున్నాయి. యిప్పుడిప్పుడే మన ప్రచార సాధనాలు గర్భిణీ స్త్రీలు ఎందుకు మంచి ఆహారం తినాలో వ్యాధి నిరోధక టీకాలు ఎందుకు తీసుకోవాలో లాంటి ''ఓనామలు'' టి.వి.లో చూపించడం ప్రారంభించారు.

వర్ధమాన దేశాలలో యిటువంటి సమస్యలు లేవు. అందువల్ల వారు గుండె జబ్బులూ, క్యాన్సర్, ఎయిడ్స్, డయాబెటిస్ మొదలగు వ్యాధుల మీద దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. కానీ మనం యితర జబ్బుల జాబితాలలో డయాబెటిస్‌ను చేర్చి ఈ జబ్బు వల్ల చాలా ప్రమాదాలు వున్నాయని చెప్పే స్థితిలో మాత్రమే వున్నాము. ★ ★ ★

(గత సంచిక తరువాయి)

# మధురవాణితో గురజాడ

పురాణం సుబ్రమణ్యశర్మ

(ఇంటర్వ్యూ/ఊహాజనితం)

గురజాడ : నీకు కోపం వస్తే చెంబుతో నీళ్ళు తెచ్చి, నా నెత్తిమీద దిమ్మరించినా దిమ్మరిస్తావు. నాటకం నీకు నచ్చలేదా?

మధురవాణి: అన్నం మెతుకును అన్నవంతా నచ్చిందా అంటే ఏ వంటుంది? కన్యాశుల్కం బీభత్స రసప్రధానమైన విషాదాంత నాటకం అన్నాడుగా కామ్రేడ్ శ్రీశ్రీ. రామ- రామ-

గురజాడ : నేనల్లా అనుకున్నానా?

మధురవాణి: కనిపించని వంద కల్పవృక్షాలకన్న ఒక ''దేశభక్తి'' గీతం మిన్న. సన్మానాలు పొందే లక్ష సామ్రాటుల కన్న ఒక కామ్రేడ్ గురజాడ మేలు అన్నాడు శ్రీరంగం వారి చిన్న వాడు.

గురజాడ : అదేవిటి విశ్వనాథ మనవాడే – అతని మీద దేనికంట వీడు విరుచుకు పడటం?

మధురవాణి: చిత్రం చిత్రం మహాచిత్రం అన్నట్లు వుంటాయి మీ మాటలు. మిమ్మల్ని కామ్రేడ్ గురజాడ అన్న శ్రీశ్రీని పక్కన పెట్టి మిమ్మల్ని అకవి అన్న విశ్వనాథని మెచ్చుగుంటున్నారు. ఏవి చోద్యం?

గురజాడ : (నవ్వి) యెంచాతంటే వాడు రాసిన వేయి పడగలు బీభత్స రస ప్రధానమైన నవల నా నాటకం కాదు. (నవ్వు) అది అంతే – పైగా అతను నా నాటకంలో రామప్పంతులు వేషం వేశాడు నాలుగేళ్ళు దీక్షగా. మాధవాచార్యులు మీనాక్షి.

మధురవాణి: కన్యాశుల్కంలో వేషం వేసిన వాడు అందులో నా ముద్దుల్ని జార్రిన రామప్పంతులు, కన్యాశుల్కానికి ఎదురుతిరగడవేమిటి అంటారు పంతులు గారు. శ్రీశ్రీ మీ నాటకం బీభత్సం అన్నందుకు మీరు వారిని వొదిలి వీరిని చేరదీయడం సవబా?

గురజాడ : నువ్వుండగా నా నాటకంలోకి బీభత్సం ఎలా వస్తుందీ? బేహద్బీ

మధురవాణి: నాతోపాటు గిరీశంగారుండగా నాటకం బీభత్సం ఎలా అవుతుంది?

గురజాడ : నా నాటకం రసగంగాధరం. అది నాకు తెలును, నీకూ తెలును. శ్రీశ్రీకేం తెలును?

మధురవాణి: నేను మిమ్మల్నో మాట అడుగుతాను. ఏమీ అనుకోరు గదా?

గురజాడ : నాకు పద్యాలు కావ్యాలు రాయడం చాతగాక గేయాలు రాస్తున్నాన న్నారు. నాటక లక్షణాలు నాకు తెలియవన్నారు. అదీ యిదీ చాతగాక యిందులో దిగానని వెక్కిరించారు. నేనేమీ అనుకోలేదే? నువ్వడిగితే నేనేవనుకుంటాను? అందులో నా అతి మధురానివి–

మధురవాణి: యిందాక నా నాటకం నీకు నచ్చిందా అని అడిగారు. నేనేవంటాను? ఆ నాటకం మీకూ లొంగలేదు. కొత్త కవిలా అలా రాసుకుంటూ పోవడమేనా? ఎంత రాసినా మీకు తృప్తిలేదు. మీజాతే అంత– వాళ్ళంతా ఎలా నడిపిస్తే అలా నడిచారు. పాత్రల్ని గారం చేసిన జనక తండ్రి మీరు. దశరథుని కున్నంత పుత్ర వ్యామోహం మీకూ వుంది మీ పాత్రల మీద. అవునా?

గురజాడ : నా నాటకాన్ని నేను జాగ్రత్తగా నిర్వహించ లేకపోయా నంటావు అంతేనా? పాత్రల మీది వ్యామోహంతో అది ఎటునడిస్తే అటు వెళ్ళాననీ అలా పెంచుకుంటూ పోయాననీ నీ పాయింటు. అది తప్పా? ఒకవేళ నిజమైనా–

మధురవాణి: మీకు తెలిసిందంతా ఆ ఒక్క నాటకంలో చెప్పెయ్యాలని మీకు వూహాం ఆత్రం. తెలుగులో మొదటి నవల మీరే రాసివుంటే అందులో ఎంచక్కా మీరు చెప్పదలుచుకున్నదంతా విప్పిచెప్పగలిగి వుండే వారు. అవునా?

గురజాడ : నవల రాయకుండా నాటకం రాయడం తప్పయి పోయిందంటావు? నాకు కుదురులేదని నీ ఉద్దేశమా?

మధురవాణి: రామ! రామ! నా ఉద్దేశం అది కాదు. నవల్లో చెప్పవలసినంత గోల నాటకంలో తెలిసి కావాలని చేశారు. అయితే కథ మీకే అడ్డం తిరుగుతోం దని తెలిసి ఆఖ్ఖే రంగూ, రుచీ, వాసనా లేని సౌజన్యారావు పంతుల్ని తెచ్చి అతనిచేత నాకు భగవద్గీత యిప్పించి బతుకు జీవుడా మీరు చల్లగా తప్పుకున్నారు. అవునా?

గురజాడ : నాటకం రాసింది పాత్రలచేత మాటలు పడ్డానికే– అను అను నీ సొమ్మేం పోయింది. నీకు లోకువయ్యాను. పాత్రలకీ లోకువయ్యాను. నా జాతకం అలాటిది మరి.

మధురవాణి: పంతులు గారికి కోపం వచ్చినట్లుంది. వీరేశలింగంగారి వితంతు వివాహాలు, సంఘ సంస్కరణా మీకు నచ్చలేదు. రఘుపతి వెంకట రత్నం నాయుడు గారు యాంటీనాచ్ గనుక ఆయన్ని సౌజన్యారావు పంతులుగా చేసి మీ లౌక్యం ప్రదర్శించారు. మిమ్మల్ని కామ్రేడ్ అన్న వాళ్ళే అచ్చంగా గాడిదలు. (నవ్వు)

గురజాడ : రోకలి తలకు చుడుతున్నావు. కానీ, వితంతు జీవితమే నరకం. అందులో గిరీశంలాటి వాళ్ళను పెళ్ళాడితే యింకా మహా నరకం కదా! మన పెళ్ళిళ్ళలో ఆడదానికి లభించని ప్రేమా, స్వేచ్ఛా వీరేశలింగం గారు జరిపే వితంతు వివాహాల్లో మరింత దుర్లభం కదా! ఇదే నన్ను బాధించిన నిజం పిల్లా!

మధురవాణి: ఒప్పుగుందాం. మరి యాంటీనాచ్ సంగతో...

గురజాడ : నాయుడుగారి గ్రూపుది వాస్తవ లోకంతో సంబంధం లేని వట్టి నైతిక దృష్టి. నాచ్ కొశ్చెన్‌ను ఆర్థిక దృష్టితో సాంఘిక దృష్టితో సంస్కర్తలు పరిశీలించలేదు. నిజమే ఆ లోపం నన్ను బాధించింది సుమా.

మధురవాణి: మరి మీరు ఆనంద గజపతి మహారాజులుం గారుంచుకున్న రామస్వామి వెంకటస్వామి రామతిలకం వంటి వేశ్యలకు గార్డియన్‌గా వున్నారు. రీవారాణిగారి అంతరంగిక కార్యదర్శిగా పనిచేశారు. కాలేజీలో మేష్టరీ వెలగబెట్టారు. మీకున్న ప్రత్యక్షానుభవం పంతులుగారికి గాని, నాయుడుగారికి గాని యేది? మీ మనస్సు గొప్పది. మీ దృష్టి మరీ కొత్తది. నిజవేనా?

గురజాడ : రాజమండ్రి, కాకినాడా ముందుకు పోతుంటే విజయనగరాన్ని వెనకబడ నిస్తానా?

మధురవాణి: గిరీశానికి కర్రకత్తీ, యిత్తడి కిరీటం, కొయ్యగుఱ్ఱం యిచ్చి వినాయకుణ్ని చేసి రెండు సమస్యల్నీ నవ్వులపాలు చేశారు.

గురజాడ : అంటే నీ ఉద్దేశం. గిరీశానికి బుచ్చెమ్మనిచ్చి పెళ్ళి చేయలేదనా?

మధురవాణి: కాదు. సంఘ సంస్కర్తలకి కొంచెమైనా లోకజ్ఞానం లేకపోవటం నవ్వు పుట్టించదా? మానవ సమాజంలోని చెడుతోనే సానివారమైన మాకు పరిచయం గాని మంచివాళ్ళు మమ్మల్ని దగ్గరకైనా రానివ్వరు కదా?

గురజాడ : అందుకే నీకు మగవేషం వేసి కోటు తొడిగి తలపాగా చుట్టి సౌజన్యారావు పంతులు దగ్గరకు పంపించాను. నా ఆల్టర్ యిగోవి నువ్వు అందుకే త్వమేవాహం అన్నాను. నాది వాక్కు, నువ్వు నా అర్థానివి.

మధురవాణి: చాలు చాలు! మీది ముందు చూపు. పందొమ్మిదో శతాబ్దంలో వుండి ఇరవై ఒకటో శతాబ్దంలోకి చూడటం గొప్పే కాని, అదే పాపం మీ అయోగ్యత. సమకాలిక ప్రగతి ఉద్యమాల పట్ల సానుభూతి లేకుండా వెక్కిరించేలా చేసింది మీ ముందు చూపు. వీరేశలింగం నిశ్చయంగా మహా పురుషుడు అని చెప్పడానికి మీకు చాలా కాలం పట్టింది కదా! మీ లెక్కలన్నీ తప్పు లేదా?

గురజాడ : మరి నీ లెక్క ప్రకారం అదంతా నా పొగరనా నీ ఉద్దేశం?

మధురవాణి: కాదు కోపం. సజ్జనులకు అధర్మాన్ని చూస్తే కలిగే ఆగ్రహం. మీ కోపవే మీ నాటకం. ఆలోచిస్తే కోపం కూడా ఓ రసమే. అదీ ఒ సొగసే-

గురజాడ : ఇక నీ కవిత్వాలు చాలించు. కొంపదీసి నాకే పాఠాలు చెప్పేట్లు న్నావు?

మధురవాణి: తిండి కలిగితె కండ కలదోయ్ కండ కలవాడేను మనిషోయ్ అన్నారు. ఇదేం కవిత్వం? మీకు కండలేక వంట్లో సేరు మాంసం లేదు గనక కండ కలవాళ్ళంతా మీకు మనుషుల్లో కనుపించారు. అవునా? (నవ్వు)

గురజాడ : ఈవేళ నన్ను పట్టించా వేమిటి? నేన్నిన్ను నెగ్గగలనా?

మధురవాణి: ఆలోచిస్తే ఇరవై యేళ్ళకు మెట్రిక్ ప్యాసయిన మీరే వెంకటేశం ఎందుకు కాకూడదు అని నవ్వు వచ్చింది. అంత టైం యెందుకు తీసుగున్నారు?

గురజాడ : నాలాగే వీరేశలింగం గారు కూడా ఆలిస్యెం చేశారు మెట్రిక్ దాటేం దుకు. ఇద్దరం ఫస్టుగా ప్యాసయిన వాళ్ళమే.

మధురవాణి: బావుంది పోలిక తోడు దొంగల్లా – చదువుల్లో వెనకబడిన వాళ్ళే తరవాత చదువుల్ని శాశిస్తారు. కాదా? (నవ్వు)

గురజాడ : నా నాటకం లాగే నేనూ కొందరికి అందను. అంటే అర్థం కాను.

మధురవాణి: కన్యాశుల్కం నాటకం కాదన్న వాళ్ళకి నాటకం అంటే యేమీ తెలియదని మనం సరి పెట్టేసుకోవాలి. శిథిలమవుతున్న రాజరికానికి మీరు నమ్మినబంటు. అందుకే మీరంటే అదో లోకువ కొందరికి. కాదా?

గురజాడ : శిథిల వ్యవస్థలో వుండి దానికి సేవచేసి ఆరోగ్యం చెడగొట్టుకున్నాను. తరవాత దాని గురించే నాటకం రాసుగుని తరించాను. కబుర్లాడు తున్నావుగాని నువ్వూ ఆ గూటి చిలకవే – ఆ ఆటే ఆ పాటే నీది.

మధువాణి: కాదన్నానా. పెద్ద దావా, కోటలోని కొలువు మిమ్మల్ని మీ ఆరోగ్యాన్ని హరించి వెయ్యకపోతే కొండు భట్టీయం, బిల్హణీయం మరిన్ని నాటకాలు రాసివుండే వారు కాదా! నన్ను మీరు వదలలేకపోయారు, గిరీశం గారు మిమ్మల్ని వదల్లేదు. మే గాడ్ బ్లెస్ యూ సర్! (అని రొమ్ముపై క్రాస్‌వేసి ఆమెన్ అన్నట్లు వంగి సలాం కొడుతుంది)

గురజాడ : నేను కన్యాశుల్కానికి సీక్వెల్ రాద్దామనుకున్నా. ఓ మాటుట్రంకు పెట్టి రాసుకున్న కాగితాల్తో రైల్లోపోయింది. తరవాత పెద్ద దావా వల్ల రాయడం కుదిరింది కాదు. ఏవిటో? అనుకున్నవి అనుకున్నట్లు సాగవు.

మధురవాణి: మీకెందుకండీ ఆ శాసనాలు? కళింగదేశచరిత్ర ఏదో రాద్దామనుకు న్నారు. లక్ష్యశుద్ధిలేక దారితప్పారు అవునా?

గురజాడ : అదేం మాట – కోటలో నా ఉద్యోగం ఎఫిగ్రఫిస్టేనే. అది నా డ్యూటీ

మధురవాణి: అందుకే దొరలచేత మాటలు పడ్డారు. నీ ఉద్యోగమేదో నువ్వు చూసుకోక కోటలో జొరబడతావు, నీకేం పనయ్యా అని. కోట అంతా నాదే అన్నట్లు పూనుకు తిరిగేవారు అవునా?

గురజాడ : నాకు చదువు చెప్పించి నన్ను పెంచి పెద్దవాణ్ని చేసిన ఆనంద గజపతి మహారాజా వారికి నేనేం చేసినా నా ఋణం తీరదు. ఆ కృతజ్ఞతా భావం నన్ను కోటకు కట్టిపడేసింది. అది తప్పెలాగవుతుంది?

మధురవాణి: మిమ్మల్ని వాళ్ళు అలా వాడేసుకోవడం వలన మీ సాహిత్య కృషి చాలా కుంటుపడింది. రాయవలసినంత రాయలేక పోయారు. పైగా పరీక్ష పత్రాలు, పాఠాలూ – పుస్తకాలూ ఒకటా మీకు.

గురజాడ : నా రథానికి నాలుగు చక్రాలు. రథ స్త్రైకం చక్రం కాదు.

మధురవాణి: ఏవిటో ఆ నాలుగు చక్రాలు?

గురజాడ : మహారాజా వారి కొలువు తదనంతరం దివాణం సేవ, పెద్ద దావా యిదంతా ఒక చక్రం అయితే–

మధురవాణి: రెండోది శాసన పరిశోధన, కళింగదేశ చరిత్ర, రాజా వారి పూర్వులను వెతికి (ఆగి) కీర్తిశేషుల్ని తవ్వి కీర్తిని వెలికి తీసి చూపడం– యిదంతా శుద్ధ దండగ చాకిరీ– గిరీశంగారే మీ చరిత్ర రాస్తే మీ జీవితం అంతా శుద్ధ దండగ అనగా వేస్టయి పోయిందని నిజంగా రాస్తాడు.

గురజాడ : ఔరా ఇంద్రజాలీ! నువ్వే యింగ్లీషు చదువుకుంటే లాయర్ మధురవాణి వయి జడ్జీల యెదుట నీ వాగ్ధాటితో ఫెళ ఫెళలాడించే దానివి.

మధురవాణి: మిగతా చక్రాల సంగతి నన్ను చెప్పమంటారా? మీరే చెబుతారా?

గురజాడ : ఒకటి సోషల్ రిఫాం అనగా సంఘ సంస్కరణ, రెండోది లాంగ్వేజి రిఫాం అంటే 'వ్యావహారిక భాషా ఉద్యమం.

మధురవాణి: కొంప ముంచారు అంకుల్. వరవీణామృదుపాణిని యేం చేశారు?

గురజాడ : అంతా నాకు ఓ నమస్కారంచేసి, మహాకవో, యుగకర్తో అని పండితుల చేత తిట్టించి తమ దారిని రానుకుపోయారు గాని ఒక్కడూ నా మార్గం ఫాలో అవలేదు.

మధురవాణి: అదా మీ విచారం. పాపం రమణారెడ్డి 'మహోదయం' అని మీ గురించి ఒక బృహద్ కవిలికట్ట రాశాడు చూడలేదా?

గురజాడ : నన్ను తిట్టిన వాళ్ళతో పేచీల్లేవు కాని అంతా నన్ను కావిలించుగున్న వాళ్ళ నించే ప్రాబ్లమ్స్. ఒకడు నన్ను మహాకవి అన్న వాళ్ళ మీద

విరుచుకుపడ్డాడు. ఏమో అన్నారు. నేను రాసినట్లు రాయకుండా నన్ను కేవలం సమర్థించే వాళ్ళ వల్ల నాకు ఎక్కువ డామేజి జరిగిందనుకుంటు న్నాను. నేను కన్యాశుల్కం రాశాక ఎన్నాళ్ళకో నా నాటకంలో రామప్పంతులు వేసి నన్ను తన శిష్యుడి చేత అకవి అని తిట్టించిన సత్యన్నారాయణ 'వేయి పడగలు' రాశాడు.

మధురవాణి: గురూజీ మీరు వేయి పడగలు చదివారా?

గురజాడ : అసిరిగాణ్ని పంపించి తెప్పించాను లైబ్రరీ ఆఫ్ ది హెల్ నుంచి.

మధురవాణి: అన్నట్లు శ్రీశ్రీ, విశ్వనాథ అంతా నరకంలోనే గదా వుంట. రామాయణం రాసినా మహాకవులు వుండేది అక్షరాలా నరకంలోనే.

గురజాడ : నువ్వో మాటు అక్కడికి రారాదూ మన వాళ్ళందర్నీ చూడొచ్చు.

మధురవాణి: చెడిన వారిని పూర్తిగా చెడగొట్టమని చెప్పలేదు మా తల్లి. ఏదో చెప్పబోయారు?

గురజాడ : కన్యాశుల్కంలో ముసలాళ్ళకు డబ్బు తీసుకుని చిన్న పిల్లల్నివ్వ కూడదని నేను రాస్తే, యీ కవి సమ్రాట్టు తన హీరోకి తన ఫ్రెండ్ కూతుర్ని (పెళ్ళాం పోతే) అదే పేరిటి చిన్న గుంటని కట్టబెడతాడు. ఎనిమిదేళ్ళ పిల్లకి పెళ్ళిచేస్తే దాని బుర్రలోకి అన్య పురుషభావం ప్రవేశించకుండా పెళ్ళికొడుకు అంటే వరుని ప్రతిమ బ్లాక్ చేస్తుందట. రైళ్ళు, బస్సులు రావడం ధర్మగ్లాని అంటాడు. పంపులు పెట్టడం మునిసిపాలిటీలు ఏర్పడడం, ప్రజాస్వామికం రావడం అంతా పతనమే దోషమే. మార్పుని యింతగా ద్వేషించే మహాకవిని నేనెక్కడా చూడలా.

మధురవాణి: మీరేం వర్రీ అవకండి నాన్న గారూ! ఈ కవి సమ్రాట్ గారి మనుమలు మనవరాళ్ళు, కొందరు అమెరికాలో – మరికొందరు యిప్పుడు కాన్వెంట్లలో చదువుకుంటున్నారు. వాళ్ళెవరికీ తెలుగురాదు. తాత గారి పుస్తకాలు చదివి. బాగుపడే అవకాశం లేదు. కవులు ఫాలోగాక పోయినా రచయితలు మిమ్మల్నే ఫాలో అయ్యారు.

గురజాడ : నన్ను ఫాలో అయ్యారా లేదా అన్నది కాదు ప్రశ్న – దేశం ముందు కెళ్తోందా, వెనక్కెళ్తోందా అన్నది సమస్య.

మధురవాణి: బ్రాహ్మల్లో గొప్పవాళ్ళనీ, మంచివాళ్ళనీ, పండితుల్నీ, జ్ఞానుల్నీ, కవుల్నీ వదిలేసి లుబ్ధావుధాన్లు, అగ్నిహోత్రావధానులు వంటి పాత్రల ద్వారా చెడును పైకెత్తారనీ – కన్యాశుల్కం ద్వారా బ్రాహ్మణ ద్వేషా గ్నిలో ఆజ్యం పోశారనీ యిలాంటి మాటలే కవి సమ్రాట్ గా రన్నారట యు వర్ ఎ బ్యాడ్ పొయెట్!

గురజాడ : ఆయనేవన్నాడో ఆయన్నే ఇంటర్వ్యూ చెయ్యరాదా? ఎవరో అన్న దానికి జవాబులు చెబుతూ కూర్చోవాలా? బ్రాహ్మలు నవ్వుల పాల య్యింది నా వల్ల కాదు.

మధురవాణి: ఏ కర్రకు నిప్పంటే ఆ కర్రే కాల్తుంది అంటారు. అయితే నాకు విశ్వనాథ వారితో ఇంటర్వ్యూ తప్పదంటారు. జో ఆజ్ఞా –

గురజాడ : ముందు శ్రీశ్రీని కదిలించి చూడు. నేను రాసిందంతా పోయి దేశభక్తి గీతం ఒక్కటే వున్నా చాలు అన్నాడని గదా నీ అలుక – అన్నీ అడుగు. ఒదలకు–

మధురవాణి: కన్యాశుల్కం మీరు రాయలేదనీ, ఎవడో శ్రీనివాసాచారి రాశాడనీ వావిళ్ళశాస్త్రుల్లు జరుక్‌శాస్త్రికి చెప్తే, జరుక్ ఆంధ్రపత్రికలో అల్లరి లేవదీశాడు. వాళ్ళంతా యిప్పుడు యిక్కడ్నే మన హెల్‌లోనే వున్నారు. పిలిపించనా?

గురజాడ : బ్రాహ్మల్లో కూడా మహాత్ములుంటారని రుజువు చెయ్యదలచుకొంటే పిలిపించు.

మధురవాణి: తప్పయింది. లెంపలు వాయించు కుంటాను. అవును మొదట దీన్ని యీ నాటకాన్ని మీరు ప్రబంధ భాషలో రాసి అది రుచించక పోవడం వల్ల గ్రామ్యంలో తిరగ రాశారని మీరే వేలూరి శివరామశాస్త్రిగారితో అన్నార్ట అది నిజమా?

గురజాడ : సత్యన్నారాయణ డైలీ యమధర్మరాజుకి 'రామాయణ కల్పవృక్షం' వినిపిస్తున్నాడ్ట. ఆ సభకి వేలూరి శివరామశాస్త్రి, అధ్యక్షుడు. నేవెళ్ళిన పుడు నువ్వు కూడా వస్తే నువ్వే అడుగుదువు గాని ఆ మాట –

మధురవాణి: నన్ను కూడా ఎందుకా నరకంలోకి లాగాలని చూస్తారు?

గురజాడ : నువ్వెక్కడ వుంటే అక్కడది స్వర్గం గాక మరే మవుతుంది?

మధురవాణి: అన్నట్లు బ్రింజాల్స్ అంటే ఏవిటండీ?

గురజాడ : మధ్యలో నీకు బ్రింజాల్స్ చింత దేనికి?

మధురవాణి: అవసరాల సుర్యారావు మీరు బ్రింజాల్స్ అని ఇంగ్లీషులో రాసిందానికి పచ్చిమిరపకాయలని తెనుగు చేశాడ్ట.

గురజాడ : నా కాగితాల ట్రంకు పెట్టే వాడికి వెళ్ళినట్లుంది. (నవ్వు) వాడికితోచి నట్లు వాడు రాశాడు. నాకు అంతే ప్రాప్తి.

మధురవాణి: యుగకర్త, మహాకవి అన్న వాళ్ళు ఆ మాత్రం చనువు తీసుకోకూడదా యేమి?

గురజాడ : సి.ఆర్. రెడ్డిని పిలు. వాడూ తెలుగు నరకంలోనే వుంటాడు. వాడికి చెప్పు నీ ఫిర్యాదులు. రెడ్డి వీళ్ళకు బాగా డోస్ యిస్తాడు.

మధురవాణి: మీది నిర్మలమైన హాస్యం అని రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ మెచ్చుకున్నాడు. సద్బ్రాహ్మడు ఇక్కడికి రాడు. ఇహరెడ్డి గారి సంగతి సరేసరి. ఆయన పగలబడి నవ్వేవారట. అందరూ కలుసుకున్నపుడు కన్యాశుల్కం డైలాగులు అప్పజెప్పడం ఆదో వేడుక. కావలిస్తే జరుక్‌ని, హనుమచ్ఛాస్త్రిని, శ్రీశ్రీని అడగండి. ఇక్కడా అదే గోల.

గురజాడ : నువ్వుండగా నేనెవర్నీ ఏదీ అడగదల్చుకోలేదు.

మధురవాణి: విజయనగరంలో మీ విగ్రహం చూశారా? (నవ్వు) విజయనగరం నిర్లక్ష్యానికి మీరు అప్పుడూ యిప్పుడూ ఎప్పుడూ గురవుతూ వస్తున్నారు. మిమ్మల్ని సప్రైజ్ చేసిందీ విజయనగరమే. విజయనగరానికెంత చేశారు?

గురజాడ : డామిట్ – కథలు అడ్డాలు తిరక్కేంచేస్తాయి? అన్నట్టు బంగోరె అనే నెల్లూరి కుర్రాడొకడు సట్లైజ్‌లో దూకి యిక్కడకు రావాలే – రేపు వాడికోసారి కబురంపించు. నా నాటకం ఒక్కసారి చదివినా వాడు ఎన్నడూ ఆత్మహత్య చేసుకోలేదు. ఎందుకంటే నా హ్యూమర్ ఫెయిలవదు. హాస్యం నా చక్రాయుధం.

మధురవాణి: అదుగో – అసిరిగాడు ఒక వేలు చూపించి ఓ రూపాయి తెమ్మంటున్నాడు.

గురజాడ : దేనికి?

మధురవాణి: శ్రీశ్రీని పిల్చుకు రావడానికి.

గురజాడ : వాడి దగ్గర నీ పేరు చెప్పి మరో రెండ్రూపాయలు గుంజుతాడు. (ఉభయులూ నవ్వుతుండగా –తెర)

(వచ్చే సంచికలో ''శ్రీశ్రీతో మధురవాణి ఇంటర్వ్యూ'')

**'Creative literatur is a Supple Medium Leaving so Much to the individual readers' imagination.**

# యోగం ఆరోగ్యానికా?

– ఎన్. ఇన్నయ్య

**మ**న సమాజంలో మూఢ నమ్మకంగా వ్యాపించిన వాటిల్లో యోగాభ్యాసం పేర్కొనదగింది. యోగంవలన శారీరక, మానసిక ఆరోగ్యం బాగా వుంటుందని ప్రచారం చేస్తున్నారు. సంస్థలుపెట్టి, ఫీజులు వసూలుచేసి, యోగం పేరిట వ్యాపారం చేస్తున్నారు. దూరదర్శన్ వచ్చిన తరువాత యోగానికి ప్రచారం విస్తృతంగా పెరిగింది. యువకులలో యీ యోగ ప్రభావం బాగా వుంటున్నది.

యోగం పేరు చెబితేగాని ఆమాత్రం వ్యాయామం చెయ్యరుగదా. కనుక అదోకందుకు మంచిదే అనే వాదన వున్నది. యోగం పాశ్చాత్య దేశాలలోకూడా నేర్చుకుంటున్నారు. కనుక యోగం గొప్పతనం దీనివలన నిర్ధారణ అవుతున్నదనే వారూ లేకపోలేదు.

ఆరోగ్యం కోసం శారీరకశ్రమ, కసరత్తు, వ్యాయమం చేయడం ముఖ్యం. పాఠశాలల్లో, బయటకూడా యిది అంగీకరించినదే. కాని యోగం ఎలా వచ్చింది?

భారతదేశంలో యోగం అనేది విశిష్టమైన, విలక్షణమైన మతపరమైన దర్శనం. దీనిని పతంజలి ప్రవచించగా, ప్రచారంలోకి వచ్చింది. యోగం ఆరుదర్శనాలలో ఒకటి. న్యాయం, వైశేషికం, సాంఖ్యం, యోగం. పూర్వ మీమాంస, ఉత్తరమీమాంస (వేదాంతం) అనే షడ్దర్శనాలలో యోగం కూడా మోక్ష సాధనకు ఉద్దేశించారు. యోగంలో చిత్తవృత్తి నిరోధం ముఖ్యం. అంటే ఆలోచన స్థంభింపజేసి, ఒకే వస్తువుపై మనస్సు లగ్నంజేయడం అవసరం. ఆత్మ పరమత్మాల సంలీనం జరగడానికి యోగంలో 8మార్గాలు చెప్పారు. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అవస్థలు పేర్కొన్నారు. యోగం చిరకాలంగా ఎన్ని చిలవలు పలవలుగా మారినా లక్ష్యం మోక్షసాధనే. ఆరోగ్యం కోసం శారీరక శ్రమ లేదా వ్యాయామం అనేది యోగంకాదు. యోగంలో ఒక్కొక్కరు ఒక స్థితికి ప్రాధాన్యత యిచ్చారు. హఠయోగం, రాజయోగం, జ్ఞాన, భక్తి కర్మ యోగాలు అలా వచ్చినవే. వివేకానందుడి రచనలు పాశ్చాత్య లోకంలో పై విధంగా ప్రచారం పొందాయి.

ఇప్పుడు యోగం పేరిట నేర్పేవాటిల్లో ఆసనాలకు, అధిక ప్రాముఖ్యత చేకూర్చారు. అక్కడే వచ్చింది చిక్కు. వూపిరి పీల్చడం, వదలడం సహజంగా జరిగిపోవాలి. ప్రాణాయామం పేరిట పీల్చిన ఆక్సిజన్ ఎక్కువసేపు స్థంభింపజేస్తే చిక్కు వస్తుంది. కార్బన్ డయాక్సైడ్ (బొగ్గుపులుసు వాయువు) గా మారిన తరువాత, దీనని సహజంగా వదలకుండా నిలిపేస్తే, రకరకాల పరిణామాలు కలుగుతాయని శాస్త్రీయ పరిశోధనలు తెలిపాయి. భ్రమలు కలగడం, మత్తు ఏర్పడడం, స్పృహ తప్పడం, యిత్యాదులన్నీ వస్తాయి. పగటి కలలువలె ఆలోచనలు రావడం తొలిదశలో ఆనందాన్నిచ్చినా క్రమేణా యిది ఉన్మత్తదశకు దారితీస్తుంది. భక్తులు ఆశ్రమాలలో, దీనినే దైవదర్శనంగా

చిత్రించేవారు. స్పృహ తప్పడాన్ని సమాధి అవస్థగా పేర్కొన్నారు. ఇలాంటి దశలలో చిక్కుకుపోయిన వారు, మతం ఆధ్యాత్మికత పేరిట చికిత్స చేయించుకోరు. అదే క్రమేణా ప్రమాదానికి దారితీస్తుంది. ఇదీ ప్రాణాయామం కథ.

ఆసనాలు పేరిట కూడా నడుంనొప్పులలో ఆస్పత్రిపాలైన వారు, రకరకాల జబ్బులకు గురైన కేసులు వున్నాయి. దీనంతటికీ యోగం అని నామకరణం చేయడంతో పవిత్రత ఆపాదించబడింది!

కుండలిని శక్తి పేరిట అవాకులు చవాకులు మాట్లాడి ప్రచారంచేసే వారున్నారు రుజువుచేసే బాధ్యత లేనప్పుడు ఏమైనా మాట్లాడొచ్చు!

తాంత్రిక విద్యపేరిట ఆశ్రమాలలో సెక్స్ అనుభవించిన వారున్నారు. ప్రభుత్వం అస్సాం నుంచి కేరళ వరకు యీ తాంత్రిక సమాచార యోగాభ్యాసాలను నిషేధించింది. ఇవ్వాళ శరీర కసరత్తు, వ్యాయామం పేరిట యోగం ప్రచారం చేస్తుంటే ప్రభుత్వం మోసపోతున్నది. నిధులుకూడా సమకూర్చు తున్నది. వ్యాయామం ఆరోగ్యానికి మంచిదనే విషయంలో ద్వందాభిప్రాయం లేదు. సమర్థులయినవారు శాస్త్రయుక్తంగా వ్యాయామం నేర్పే వారివద్ద శ్రద్ధగా నేర్చుకుంటే చాలా మంచిదిశారీరకంగా, మానసికంగా కూడా.

దర్శనంగా - యోగం ఒక నమ్మకం. దీనివలన మోక్ష సాధన కలుగుతుందనేది విశ్వాసం. అదొక మూఢ నమ్మకంగానే కొనసాగాలిగాని, అది శాస్త్రీయమనడం సైన్స్‌ను దుర్వినియోగ పరచడమే. సైన్స్ ముసుగలో సాగిపోతున్న యీ మూఢనమ్మకానికి చదువుకున్నవారు గూడా బానిసలుగా మారడం మన మనోగతంగా వెనుకబడిన తనానికి మరో నిదర్శనంగా చూపవచ్చు ●

## 'Egg signals sperm to swim up to it'

WASHINGTON, April 2 Scientists have discovered that there is direct evidence that an unfertilized human egg communicates with sperm, alerting the sperm to its presence and probably triggering their swim up the fallopian tube to the awaiting egg, reports PTI.

The scientists, Mr. David Gardners of the University of Texas Southwest Medical Centre in Dallas and Mr. Michael Eisenbach and his colleagues at the Weizmann Institute in Israel, in an article in the Proceedings of the National Academy of Sciences, say that if they can learn exactly what the attractant is, they might be able to help women who are infertile for lack of it.

Also, for birth control purposes, it might be possible to produce an antibody to counteract the attractant.

In the laboratory, a tiny drop of the mysterious fluid acts like a powerful beacon, according to the scientists. The sperm turn their heads and start swimming vigorously towards the fluid, which is secreted by the follicle that produces an egg during ovulation.

Such communication has long been suspected but this is the first time researchers have identified a medium that appears to shuttle messages between the egg and sperm as they move towards their rendezvous in the fallopian tube.

# కళాజ్యోతి

– టి.వి.యస్.బి. శాస్త్రి

ఇది అణు యుగం. కాంక్రీటు కీకారణ్యాల్లో మనుగడ కోసం ఆధునిక మానవుడు పోరాటం చేస్తున్నాడు. మానసిక, శారీరక సమస్యలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. మానవ హృదయాల్లో అశాంతి చీకట్లు అలముకుంటున్నాయి. నిత్య సమస్యలతో సతమత మవుతున్న నేటి మానవుడు కళలకు దూరం అవుతున్నాడా? నేటి మానవుడే కాదు, ఏనాటి మానవుడూ కళలకు దూరం కావడం జరగలేదు. అలా జరగదు కూడా! ఆదిమ మానవుడినుంచి ఆధునిక మానవుడి దాకా, కళ అతని జీవితంలో ఒక ముఖ్య భాగం. ఒక్కో కళారూపం ఒక్కో నదిగా ప్రవహించి సంస్కృతి అనే సముద్రంలో కలుస్తుంటుంది. మానవుడు చేసే ప్రతిపనీ ఏదో ఒక కళారూపం అయి ఉంటుంది. ఆ కళ ఎంత కౌశలంగా, ఎంత సృజనాత్మకతతో రూపం దాల్చిందనేది మానవ సంస్కృతిలో ప్రతిబింబిస్తుంటుంది. మానవ జీవితమే ఒక కళ!

శిల్పం, చిత్రకళ, సాహిత్యం, నృత్యం ఇత్యాది లలిత కళలమీద ఇష్టత తగ్గి, సినిమా, టి.వీ.ల వంటి యాంత్రిక కళలమీది ఇష్టత పెరుగుతోంది. ప్రాచీన భారతీయులు కళలను అరువది నాల్గుగా వర్గీకరించారు. వాటిని పరిశీలిస్తే వారి దైనందిన జీవితంలో ప్రతి అంశమూ ఒక కళారూపమే. పారిశ్రామికం, పెరిగిన విజ్ఞాన శాస్త్రీయభావం, శారీరక మానసిక అవసరాలూ ఆ వర్గీకరణని మరింత విస్తృత పరిచి ఆ సంఖ్యను సనూరు నాల్గు వందలకి పెంచాయి. సినిమా, టీ.వీ., ఫోటోగ్రఫీ, గ్రాఫిక్ చిత్రకళ, వైద్యశాస్త్రానికి సంబంధించిన ప్లాస్టిక్ సర్జరీ, బ్యూటీ ట్రీట్‌మెంట్, బట్టల డిజైనులు రూపొందించడం, అందంగా బట్టలు కుట్టడం, హైర్ డ్రస్సింగ్, గృహాలంకరణ (Interior Decoration) లాటి వన్నీ కళలోని భాగాలే. మానవుడి ప్రవర్తన, తోటి మానవులతో అతని సంబంధ బాంధవ్యాలూ, మాటతీరు లాటివన్నీ కళలే! పెరిగిన మనోవైజ్ఞానిక ఆధారాల ప్రభావంతో ఇవి కళారూపాలయినా యనవచ్చు. ఈ కళారూపాలన్నీ ఆధునిక మానవుని దైనందిన జీవితంలో అనుక్షణం అనుభవైక వేద్యాలయ్యే చర్యలే! వీటన్నింటిలోనూ ఉపయోగ ప్రాధాన్యతా, రసప్రాధాన్యతా వివిధ పాళ్ళలో ఉంటాయి. పైన పేర్కొన్న వాటిలో ఉపయోగ ప్రాధాన్యత ఎక్కువ ఉన్నట్లుగా అనిపించినా, రసానందాన్ని కూడా ఇస్తాయి. రసానుభూతిని ఇవ్వని కార్యం కళ కానేరదు. కళా రూపాల్ని ఉపయోగ దృష్టితో తిలకించడం మొదలుపెట్టి, రస దృష్టితో తిలకించడం మానివేస్తే, ఆ కళ నిష్ప్రయోజనమే!

పూర్వం ఏ కొద్దిమందికో అందుబాటులో ఉండేవి కళలు నేర్చు కోవడానికి. ఈనాడు అందరికీ అందుబాటులో ఉంటున్నాయి. హైర్ డ్రస్సింగ్ వంటికళలు ఒకనాడు ఒక కులానికే పరిమిత మయితే, నేడు అన్ని కులాలవారూ నేర్చుకొని నైపుణ్యాన్ని పొందుతు న్నారు. మన సమాజంలో కళాభ్యాసానికి ప్రత్యేక శిక్షణా సంస్థలు ఎన్నో వెలుస్తున్నాయి. కళాశాలలూ, విశ్వవిద్యాలయాలు ప్రపంచదేశాల్లో విస్తరిస్తున్నాయి. కళ కళకోసం కాక కూడుకోసం కూడా అయినందున, ఏదో నామమాత్రంగా కాక మరింతగా విద్యార్థులకి పాఠ్యాంశాలుగా ఇవి మారాలి. కళా దృష్టిని విద్యార్థి దశనుంచి నేర్పాలి.

కళా ప్రభావం సమాజంమీద ఎంత ఉంటుంది? ఇంతింత అని చెప్పడం సాధ్యంకాదు. చిత్రకారుడు చిత్రించే ఒక్కోరంగు మానవుని మానసిక ప్రవృత్తిమీద ఒక్కో ప్రభావం కల్గిస్తుంది. గృహాలంకరణకి ఎంచుకునే రంగు ప్రభావం గృహంలో నివసించేవారి మానసిక ప్రవృత్తుల మీద ప్రతిబింబిస్తుంటుంది. గృహాలంకరణ (Interior Decoration) కళని నగరాల్లో ఎక్కువగా ఆదరిస్తున్నారు. కాంక్రీటు గోడలమధ్య కల్పిత వసంతాలను పూయించ గల్గుతున్నారు. సంగీతంలోని శ్రవ్య మాధురికి రాళ్ళూ మొక్కలూ కూడా తన్మయత్వం చెందుతాయి. మానవ హృదయాన్ని రాగం ఎంత గాఢతరంగా కదిలించగలదో గుర్తించి వైద్య ప్రక్రియలో ఉపయోగిస్తున్నారు. పరిశోధన జరుగుతోంది ఇంకా! దృశ్య, శ్రవణ ప్రధానమయిన సినిమా, టీ.వీల ప్రభావం ఆధునిక మానవుని నైతిక ప్రవర్తన, కట్టుబాట్లు, నడవడికమీద ఎంతగానో పడుతోంది. వెనుకటికి ఒక ఫ్రెంచి చిత్రకారుడు తన చిత్రాల్లోని మానవ మూర్తులకి ప్రత్యేక తరహాలో బొటన వ్రేళ్ళను చిత్రిస్తే, కొంతకాలానికి వారి సమాజంలోని పిల్లలు అదే తరహా బొటన వ్రేళ్ళతో జన్మించారట. కళాప్రభావం సమాజంమీద అంతగా ఉంటుంది.

ఈనాడు జనాదరణ పొందుతున్న కళలు సినిమా, సాహిత్యం. అవి హింస, అలజడి, అశాంతి, సెక్సు ప్రాధాన్యతతో వస్తూ సమాజంమీద దుష్ప్రభావాన్ని కల్గిస్తున్నాయన్న విమర్శ సర్వత్రా వినిపిస్తోంది. చిత్రకళ, శిల్పం, సంగీతం, నృత్యం వంటి లలితకళలు సామాజిక స్పృహ కోల్పోయినాయంటున్నారు. నియమ బద్ధత లోపించి ప్రేక్షకులకు అయోమయాన్ని కల్గిస్తున్నాయన్న విమర్శ వస్తోంది. సమాజం కళాకారుల్ని వేలెత్తి చూపు తుంటే, కళాకారులు సమాజంమీద నెపం వేస్తున్నారు. సమాజం ప్రభావం కళమీద ఉంటుందా? కళ ప్రభావం సమాజంమీద ఉంటుంధా? ఇది చెట్టు ముందా? విత్తు ముందా? అని అడిగినట్లుంటుంది. కళాసృష్టి చేసే కళాకారుడూ ఈ నవ్య సమాజంలోని వాడే! అతడూ ఆర్థిక అవసరాల నిమిత్తమే కళను పోషిస్తున్నాడు. ప్రపంచంలోని అశాంతి, అలజడి, రక్తపాతమే అతని కళలో చోటుచేసుకుంటుంది. సమాజం అనే పదార్థంలో కళాకారుడూ ఒక అణువే! కళాకారుని అంతర్జగత్తు, బాహ్య జగత్తుల సమ్మేళనమే కళ. అతని చుట్టుప్రక్కల వాతావర ణంలో లేని బద్ధత కళలోకి మాత్రం ఎలా ప్రవేశిస్తుంది? కళ ప్రభావం సమాజంమీద, సమాజం ప్రభావం కళమీద సమానంగానే ఉంటుంది నేడు.

అయితే జరగవలసిన పరిణామం అదికాదు. సమాజంమీద నెపంవేసి కళాకారుడు తనదోవన తాను కళాసృష్టి చేయడం సమంజసం కాదు. కళాకారుడు కళకూ సమాజానికి మధ్య స్వేచ్ఛగా మసలే జీవి కావాలి. వివేచనతో నవ్య మానవుని సహృదయతను మేల్కొల పాలి. ఉత్కృష్టమయిన కళను సమాజానికి అందించాలి. కళాసృష్టి ప్రగతి శీలంగా ఉండాలి. యుద్ధ భయంతో, రాజకీయ అస్థిరతతో, ఈతిబాధలతో అట్టుడుకిపోయే విశ్వమానవుని అంతరంగాన్ని కళాకారుడు మరింత సంక్షోభానికి గురిచెయ్య కూడదు. విశ్వమానవ కళ్యాణానికి కళాజ్యోతి వెల్గాలి. నవ్య మానవుని హృదయంలో కమ్ముకుంటున్న చీకట్లను పారద్రోలే మణిదీపాలుగా అవతరించాలి కళలు.

• ● •

# తనదైన ఒక అద్భుత ప్రపంచాన్ని సృష్టించుకున్న
# గ్రాహం గ్రీన్

తన 86వ యేట గత ఏప్రిల్‌లో మరణించిన గ్రాహం గ్రీన్ 54 గ్రంథాలు రచించాడు. వీటిలో నవలలు, కథానికలు, విమర్శనా గ్రంథాలు, సినిమా స్క్రిప్టులు ఉన్నాయి. ఈ యితివృత్తాలలో ఎక్కువ భాగం ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలలోనివి. ముఖ్యంగా కల్లోలిత ప్రాంతాలలోనివి. 'బ్రైటిన్ రాక్', 'ది థర్డ్ మాన్', 'ది పవర్ అండ్ ది గ్లోరీ' వంటి రచనలలో జీవన పోరాటాలలో నలిగిపోయినవారిని, బాధా సర్పదష్టులను వెనకేసుకుని వస్తాడు. దక్షిణ అమెరికాల్లోని బనానా రిపబ్లిక్కుల లోని నిరంతర సంఘర్షణలు జన జీవితాన్ని ఎలా అమానుషం చేస్తాయో నిరూపించాడు. నిశితమైన ఆయన పరిశీలనకు ఏమనిపించిందంటే - అతి క్రూరత్వానికి, కారుణ్యానికి మధ్య సూక్ష్మ గోచరమైన రేఖ మాత్రమే వుందంటాడు.

గ్రాహం గ్రీన్ 1904 సం.లో అక్టోబర్ 2న ఇంగ్లండులోని 'బెర్క్‌హేంస్టెడ్' లో పుట్టాడు. తండ్రి స్కూలు హెడ్ మాస్టర్. తన 22వ ఏట కేథలిక్ మతం స్వీకరించాడు. అయినా అతను జీవించిన జీవిత విధానాన్ని చూసి విమర్శకులు ఆయన్ని కేథలిక్ తటస్థుడు (ఎగ్నాస్టిక్) అని అన్నారు. విడాకులు యిచ్చిన తన భార్యతో సహా కొంతమంది విమర్శకులు గ్రీన్ హృదయంలో మంచు కరడుకట్టి వుందని నిందించారు. కాని అది నిజం కాదనిపిస్తుంది. ప్రపంచంలోని దుష్టత్వాన్ని, బర్బరత్వాన్ని, మొరటుతనాన్ని ఆయన ఎంతో దగ్గరగా గమనించడమే కాకుండా రచయితగా ఈ విషయాల్ని అందరికీ తెలియజెప్పాడేగాని ఎక్కడా సమర్థించలేదు. ఉదాహరణకు 'కమేడియన్' అనే నవల తీసుకుందాము. 'హేయితీ' ద్వీపాలలో 'దువాలియర్' అనే నియంత రాజ్యం ఏలాడు. ప్రత్యర్థుల్ని, ప్రజలను అనేక హింసలు పెట్టేవాడు. కసి తీరక అనేకమంది మీద మనచేతబడి లాంటి 'వూడూ' ప్రయోగించాడు. ఈ నవలలో ఈ నియంత పైశాచికత్వాన్ని లోకానికంతా బట్టబయలు చేశాడు గ్రాహం గ్రీన్. అట్లాగే 'క్వయట్ అమెరికన్' వంటి రచనలలో అమెరికా ప్రభుత్వ ద్వంద నీతిని, నయవంచనను, అది సృష్టిస్తున్న కొత్త ప్రపంచపు రీతిని నిరసించాడు.

మరో వైపున క్యూబా అధినేత ఫిడెల్ కాస్ట్రోత్ సహా కమ్యూనిస్టు నియంతలు అనేకమందితో 'నువ్వు' అని పిలిచేటంత దగ్గర సంబంధం ఆయనకు వుండేది. అయినా సోవియట్ రష్యాలో అసమ్మతివాదుల్ని జైళ్లలోకి నెట్టినపుడు తను తీవ్ర నిరసనను వ్యక్తం చేశాడు. పైగా తన రచనలను వేటినీ రష్యన్ భాషలోకి అనువదించరాదని ఆంక్ష విధించిన సాహసవంతుడాయన. బహుదూర ప్రాంతాలు, అనేక ఖండాలు విస్తృతంగా పర్యటించి రచనలు చేసినవాడు గ్రాహం గ్రీన్. ఈ పర్యటనల విశేషాలు అనేకం - 'పాత్ర కోసం అన్వేషణ' అనే ఆయన గ్రంథంలో చూడవచ్చు. తన రచనల కార్యక్షేత్రానికి 'గ్రీన్‌లాండు' అనే

ఒక మినీ వూహాలోకాన్నే సృష్టించుకున్నాడు.

ఒక మూసలో యిమడని, ఒక వర్ణనకి అందని సంక్లిష్టమైన రచయితగా ఈయన కనిపిస్తాడు. బహుశా గొప్ప రచయితలంతా యిలాంటి వాళ్లేనేమో! షరాబుల్లాంటి విమర్శకులెవరూ గ్రాహం గ్రీన్‌ని అంచనా కట్టి యితను ఫలానా బ్రాండు రచయిత అని ముద్ర వేయలేకపోయారు. నోబెల్ బహుమతి రాని గొప్ప రచయితల్లో గ్రీన్ ఒకడు. ఆయన దీన్ని గురించి ఏమంత పట్టించుకోలేదు. ఫ్రాన్సు, బ్రిటనులలో మాత్రం అశేష పాఠకలోకం ఆయనకు బ్రహ్మ రథం పట్టి, అనేక సత్కారాలు అందించారు.

గ్రాహం గ్రీన్‌కి ఆర్.కె. నారాయణ రచనలంటే ఎంతో ఇష్టం. ''మాల్గుడి పట్టణంలో'' అన్న వ్యాసంలో ఆయన యిలా అన్నాడు:

''మాల్గుడిలో నాకు తరువాత తారసపడే వ్యక్తి ఎవరు? నారాయణ నవల చదివేక నాకు వచ్చే ఆలోచన యిది. అంటే యింకో నవలకోసం వేచివున్నానని కాదు. నా యింట్లోంచి బైటకు వెళ్లి, మాల్గుడి వీధిలో నిలబడి చూస్తూ వుంటాను. దుమ్ము ధూళితో నిండివున్నా నాకు ప్రియమైనది ఆ వీధి. ఒక కొత్త వ్యక్తి కోసం ఎంతో ఆశగా, ఆత్రుతగా ఎదురు చూస్తాను. ఒక కొత్త మానవ అస్తిత్వానికి ఆ వ్యక్తి తలుపులు తెరుస్తాడని నాకు తెలుసు.'' ●

– మంచిరాజు శ్యామలరావు

– సి. ధర్మారావు

## LOSSES

The number of Public Sector Undertaking increased to 244 last year. [illegible] of these the loss-making companies numbering 103 incurred losses of Rs.1,745 crores in 1989-90. There are 40 chronically sick units and it has been estimated that revamping them would mean writing off losses of [illegible],300 crores. Fresh investment in only 28 units might involve additional outlays of Rs.3,300 crores; compensation in the events of closure may involve a similar amount.

This in short, is the magnitude of the problem of drawing up any plan of reform of the public sector units and it is not surprising [illegible]

If India is secular today, it is only because it is a Hindu majority country.
— L.K. Advani.

I have found in my lifetime that people are usually much more moved by economics than by morals.
— *Labour Peeress Baroness Phillips, in The Independent.*

The Janata dal is again cooking a khichiri, and people are fed up of eating it; but the BJP is making a kheer.
— Atal Behari Vajpayee

All of us who love him; who were devoted to him, wish that the man had been as great as the event. He is not.
— *Marianne Wiggins, on her husband Salman Rushdie, in* The Sunday Times.

**"In terms of what it takes to win, consumer banking is a little like building cars. Corporate banking is more like delivering medicine."**
— *John S. Reed*, chairman and chief executive officer of Citicorp, in Business India.

• **"Inflation is like toothpaste. Once it's out of the tube you can hardly get it back in again."**
— Karl Otto Pohl, President of Germany's Bundesbank, in Newsweek.

One cannot be a successful politician and remain fully honest — Mr. J.R.D. Tata on Mr. V.P. Singh.

*The new world order is not very new and certainly not very orderly.* — Meg Greenfield in Newsweek.

History is a cemetery of oppressed people. — Mr. Afif Safieh, PLO representative in Britain.

MISIMI/ మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 020

Postal Regd. No.H/SD/191



Glory days: Meena Kumari in 'Baiju Bawra'